నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం బాపట్ల
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు 8





## రథంపై ఊరేగిన ఆదిదంపతులు

- అంగరంగ వైభవంగా నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం
- శివనామస్మరణతో మార్మోగిన పొదిలి పట్టణం
- పోటెత్తిన భక్తజనం, పర్యవేక్షించిన ఎస్పీ దామోదర్
- డిఎస్పీ ఆధ్వర్యంలో, సిఐ పర్యవేక్షణలో భారీ బందోబస్తు

8 లో...

### పేదలకిచ్చే ఇళ్ల స్థలాల కోసం
# అనువైన భూములు గుర్తించాలి

**పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలి**

**తహసీల్దార్లు, ఆర్డీవోలు, హౌసింగ్ పిడిలతో మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు ఇబ్బందులు లేకుండా ప్రజలకు సకాలంలో అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం తూర్పునాయుడుపాలెంలోని



తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆరు మండలాల తహసీల్దార్లు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు, హౌసింగ్ పిడితో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. భూరీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించే అంశంలో రైతులు, కలెక్టర్‌తో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని అన్నారు. అనంతరం గ్రామ సచివాలయ యానిమల్ హస్బండ్రీ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అటెండెన్స్ ఆప్షన్‌లో అధర్ ఆప్షన్‌ని పునరుద్ధరించరాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కూటమికే ప్రజా మద్దతు.. ప్రగతి వైపే గ్రాడ్యుయేట్లు: మంత్రి అనగాని

రేపల్లే, మేజర్‌న్యూస్: కూటమి బలపరిచిన అభ్యర్థికి ప్రజల మద్దతు ఉందని ప్రగతికి మద్దతుగా గ్రాడ్యుయేట్లు ఓట్లు వేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని ప్రకాశం మున్సిపల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు రావడం





అభినందనీయమన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం వైపు గ్రాడ్యుయేట్లు ఉన్నారని చెప్పారు. గత పాలకులు అనుసరించిన అరాచకపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకొని, రాబోవు తరాలకు మంచి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లు హైదరాబాదు, బెంగళూరు పూణే లాంటి నగరాల నుండి వచ్చి ఓటు హక్కును ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని బలపరిచే దిశగా ఓటింగ్ నడుస్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో నూతన సంస్కరణలను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఓటు వేయడం మన బాధ్యత, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు మిగతా 8లో



## సమస్యలుంటే ఫిర్యాదు చేయండి: కలెక్టర్ వెంకటమురళి

రేపల్లే, మేజర్‌న్యూస్: పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఏవైనా సమస్యలు ఉటే అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ సూచించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రకాశం మున్సిపల్ స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేచోట అయిదు పోలింగ్ కేంద్రాలు ఉండడంతో జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యూలైన్‌లో ఉన్న మిగతా 8లో

# కట్టుకథలు చెప్పడం మానుకోండి

- బాధ్యతగా పని చేయడం నేర్చుకోండి
- ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి
- పి-4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
- ప్రతి ఇంటికి ఇంకుడుగుంత ఉండేలా చూడాలి
- పుల్లలచెరువు, వైపాలెంలో కలెక్టర్ అన్సారియా పర్యటన

యర్రగొండపాలెం, పుల్లలచెరువు, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా మండల స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాద్‌తో కలిసి ఆమె ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలు శాఖల మండల స్థాయి అధికారులతో ఎర్రగొండపాలెంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి డీప్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని స్పష్టం



మిగతా 8లో

# అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంతల రహిత రహదారుల నిర్మాణంలో అధికారుల పనితీరు మారాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.రేపల్లె-నిజాంపట్నం, చెరుకుపల్లి-నిజాంపట్నం,పిట్టలవానిపాలెం,నగరం మండలాల లో రహదారుల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. మరమ్మతు పనులు సక్రమంగా జరగకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేసి ఆయా రహదారులను పరిశీలించారు. గుంతలు రహిత కార్యక్రమం కింద పనులు మంజూరై మూడు నెలలు గడిచిందన్నారు. నేటికి కొన్ని ప్రాంతాలలో పనులు ప్రారంభించక పోవడం ఏమిటని ఆర్అండ్‌బి అధికారులను ఆయన ప్రశ్నించారు. రహదారులపై గోతులు పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులకు పట్టడం లేదా అని నిలదీశారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గుంతల రహిత కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందన్నారు.క్షేత్రస్థాయిలో మాత్రం పనులలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పివిపాలెం మండలంలోని 13 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి అధికారులు చేపట్టిన మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. రహదారిపై నడుచుకుని వెళ్తూ స్థానికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. మరమ్మతు పనులు ఎప్పుడు జరిగాయి, ఎలా జరుగుతున్నాయి, ప్రజలకు ఉపయోగంగా ఉందా, అంటూ.. ఆరా తీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకపోవడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు.ఆయన వెంట ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## ఉమామహేశ్వర స్వామి కల్యాణం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు ప్రాంతం లో వేంచేసి ఉన్న రుక్మిణి సమేత పాండు రంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణములో ఉమామహేశ్వర స్వామికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని 26 తారీకున స్వామివారి పంచామృత స్నాపన కార్యక్రమం అదేవిధంగా 27వ తారీఖున స్వామివారి ఉత్సవమూర్తులకు విశేష శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. కళ్యాణోత్సవ కార్యక్రమాని పరాశరం రఘురా మాచార్యులు విచ్చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారి కల్యాణానికి పీటల మీద కూ ర్చున్నటువంటి దంపతులు మురళి వెంకటరమణ నీరజా దేవి దంపతులు అదేవిధంగా ఆలయ ధర్మకర్త మార్పూరి బద్రీ నారాయణ దంపతులు. ఆలయ అర్చకు లు గొంపిచర్ల కేశవాచార్యులు కల్యాణోత్సవానంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గుంటూరు, కృష్ణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిజాంపట్నం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని రెండు పోలింగ్ కేంద్రాలలో నిజాంపట్నం ఏజీకే పేట పాఠశాల లో బూత్ నెంబర్ (409)లో 737 ఓట్లు ఉండగా 475 పోలైనట్లు మరియు అడవులదీవి యూపీ హెచ్ఎస్ పాఠశాలలో బూత్ నెంబర్ (410)లో 839 ఓట్లు ఉండగా 656 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలియజేశారు. నిజాంపట్నం 65 శాతం అడవులదీవి 78 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలియజేశారు. తాసిల్దార్ షాకిర్ పాష పర్యవేక్షణలో నిజాంపట్నం ఎస్సై, అడవులదీవి ఇంచార్జ్ ఎస్ఐ కె. తిరుపతిరావు తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు. మొత్తానికి పోలింగ్ ప్రశాంతంగా జరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## కొల్లూరులో ఎమ్మెల్సీ ఎన్నికలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరంలోనే వాహనా లను నిలుపుదల చేశారు.

## విశ్వనాద్‌ను పరామర్శించిన చలసాని



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రొఫెసర్ సజ్జ విశ్వనాద్‌ను ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ పరామర్శించారు.విశ్వనాథ్ తల్లి గారు ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న చల సాని శ్రీనివాస్ గురువారం వేమూరులోని సజా విశ్వనాద్ గృహాన్ని సందర్శించి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ తల్లి గారికి నివాళులర్పించి తన సంతాపాన్ని తెలియజేశారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన సజ్జ శ్రీనివాస్,అన్నే ప్రసాద్, మన్నె రాజా పాల్గొన్నారు.

## ఆంగ్లేయులకు సింహ స్వప్నం ఆజాద్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆయన. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు ఆజాద్. ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిది. ఆంగ్లేయుల చేతికి చిక్క కూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్టోల్ తో కాల్చుకొని, అమరుడయ్యారు ఆజాద్. నేటి యువత ఆయన జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలి.చంద్రశేఖర్ ఆజాద్ 94 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయవాది జమ్మద్ భాష, సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ, ఉపాధ్యాయ సంఘ నాయకులు బడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఉప్పూడి గ్రామ ప్రజల ప్రభ



రేపల్లే, మేజర్‌న్యూస్: మండలంలోని అరవపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం వైభవంగా ముగిసింది. ఉప్పూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు అల్లం శెట్టి నరేష్, అల్లం శెట్టి సతీష్ ప్రత్యేకంగా తయారుచేసిన ప్రభ అందర్నీ ఆకర్షించింది సుమారు 60 అడుగుల ఎత్తు ఉన్న ప్రభను ఉప్పూడి గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకొని భక్తులకు ఆహ్లా దాన్ని కల్పించింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవ త్సరాలుగా బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా ఉప్పూడి గ్రామం నుండి ప్రభను తీసుకురావటం జరుగుతుం దన్నా రు.ఈ మేరకు భక్తులకు మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇప్పుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: శాసనమండలి ఎన్నికలలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగలేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. బాపట్ల పట్టణం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని 413, 414, 413-ఏ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. 413 పోలింగ్ కేంద్రం పరిధిలో 546 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 1:45 గంటలకు 300 ఓట్లు పోలయ్యాయని సంబంధిత పిఓ కలెక్టర్ కు వివరించారు. బాపట్ల పట్టణంలో పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఓట్లు అధికంగా ఉన్న రేపల్లె, బాపట్ల మండలాలలో పరిశీలించామన్నారు. ఓటర్లకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు వేస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో జరిగాయి.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా తన ఓటు హక్కును 398 వ పోలింగ్ బూత్ లో వినియోగించు కున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచనల మేర తూచా తప్పకుండా భట్టిప్రోలు పరిసర గ్రామాల కార్యకర్తలు నాయకులు ప్రతి ఓటును పోల్ చేయించడంలో అవిరాల కృషి చేశారన్నారు.ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారి గెలుపు సునాయాసంగా ఉంటుందని ఆయన ధ్యాన వ్యక్తం చేశారు. భట్టిప్రోలు పోలింగ్ స్టేషన్లను వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు పరిశీలించారు.ఆయన ఆదేశాలతో భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విశ్వబ్రాహ్మణ కాలనీ లో గల శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారి కళ్యాణము వైభవపేతంగా జరిగింది. తెల్లవారుజాము న 5 గంటలకు కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము పురోహితుల వేంచేసిన భక్తులు చే ఆచరింపజేసి భక్తులు స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమము విశ్వబ్రాహ్మణ సం ఘం, స్వర్ణకార సంఘం వారు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగినది. కళ్యాణ మహోత్సవంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెదు రుపర్తి లక్ష్మణ మూర్తి, లక్కరాజు సూరి బాబు, విగ్రహ దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## నగరంలో 69.25 శాతం ఓటింగ్ నమోదు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు పోలింగ్ బూత్‌లు అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక మండల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లకు నిర్వహించిన పోలింగ్ స్టేషన్ 402లో పురుషులు 415 మంది, స్త్రీలు 161 మంది మొత్తం 522 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ 403లో పురుషులు 361 మంది, స్త్రీలు 153 మంది మొత్తం 568 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1090 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 69.25 శాతం ఓటింగ్ నమోదయ్యింది. నగరంలో పూర్తి బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగాయి.

## శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు



రేపల్లే, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరవపల్లిలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తుల నుంచి వచ్చిన కానుకలను గురువారం లెక్కించారు. హుండీ లెక్కింపులో గత సంవత్సరం కంటే రూ 27,046 రూపాయలు అధికంగా వచ్చాయని ఆలయ కార్యనిర్వాహాధికారి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. ఈ మేరకు తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించిన ఉద్యోగులకు సిబ్బందికి భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతాంగంపై కేంద్ర కుట్రపూరిత దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి

## మార్చి 5న జిల్లా కేంద్రాల్లో ధర్నా, 10న గుంటూరులో రాష్ట్రస్థాయి ధర్నా

### సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :దేశంలో రైతాంగ ఉద్యమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రపూరిత దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ మార్చి 5వ తేదీన జిల్లా కేంద్రాలలో, మార్చి 10న గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు. ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్లో సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని జాతీయస్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా ఐక్యత తీయటమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా అనేక కథనాలను ప్రచారం చేస్తూ గిట్టుబాటు ధరలపై ఒప్పందం కుదురుతున్నట్లు పొట్ల పూజితమైన దుష్ప్రచారం చేస్తున్నారని ధైర్యమెత్తారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కె. హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైట్ బర్లి, బ్లాక్ బర్లీ పొగాకు దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ సహజంగా దొరికే నీటిని చంద్రబాబు నాయుడు సరుకుగా చూస్తూ వ్యవసాయానికి నీటిని అమ్మేందుకు చూడటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరారెడ్డి, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ సాయి, విప్లవ రైతు సంఘం జిల్లా కన్వీనర్ భీమవరపు సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు సిహెచ్ సాగర్, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రాజశేఖర్‌లు మాట్లాడారు.

# పంచలింగేశ్వరుడికి అన్నాభిషేకం

### కనుల పండుగగా శివయ్యకు కళ్యాణం, అభిషేకాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక అంజయ్య రోడ్డులోని పంచలిగేశ్వర దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి జాగరణ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు నిడుబ్రోలు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శివయ్యకు ఘనంగా కళ్యాణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి దేవాలయంలో శివరాత్రి ప్రాశస్యంపై కోటేశ్వర శర్మ ప్రవచణ కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రవచనాలను ఆశాంతం ఆసక్తిగా విని తరించారు. రాత్రి 12గటంటలకు ఘనంగా శివయ్యకు అన్నాభిషేకం నిర్వహించారు. హాజరైన వందలాది భక్తులు అభిషేకాలను తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పంచలింగేశ్వర దేవాలయంలో నిర్వహించే అన్నాభిషేకానికి నగరంలోనే ఒక ప్రత్యేకత ఉంది. కార్యక్రమాల్లో అర్చక బృందం సుబ్బరాయ శాస్త్రి, సుబ్రమణ్యం, కళ్యాణం సాకేత్ శర్మ, కమేలేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

**'E' Procurement Tender Notice No.477/2024-25,Dt.27.02.2025**

| | | | |
|---|---|---|---|
| | | | 477/2024-25 |
| 1. | Number of Works | : | 1 |
| 2. | Total value of works | : | Rs.40.00 Lakhs |
| 3. | Download Start Time | : | 28.02.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | : | 04.03.2025 @ 4.00 PM |

**For Details - www.apeprocurement.gov.in, Ph: 98499 06599**

**Executive Engineer,**
**Ongole Municipal Corporation.**


# కందుకూరు కోర్టు పరిధిని కుదించుట సమంజసంకాదు

– అభివృద్ధి కమిటీ –



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిని కుదిస్తూ హైకోర్టు వారు ఆదేశాలను జారీ చేయడం కోర్టుపరిధిని కుదించడం సమంజసం కాదని కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కమిటి సభ్యులు పేర్కొన్నారు. కోర్టు పరిధి కుదించడం అశాస్త్రీయం అని కమిటీ అభిప్రాయ పడినది .కందుకూరు కోర్టు పరిధిలో ఉన్న పొన్నలూరు, కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ,మండలాలను ఒంగోలు కోర్టు పరిధిలోనికి చేర్చడం సబాబుకాదని , కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. రెండవ అతిపెద్ద రెవిన్యూ డివిజన్ అయిన కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడం, కందుకూరు డివిజన్ పరిధిని ఆరు మండలాలకి కుదించడం కారణంగా ప్రకాశం జిల్లాలోని నిలిచిపోయిన పై మండలాలను ప్రకాశం జిల్లా కు చెందిన ఒంగోలుకు తరలించినట్టుగా భావించవలసి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని , హైకోర్టు వారు తీసుకున్న కోర్టు కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకో వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి మండలి అధ్యక్షులు డాక్టర్ వి శివరాం ఆదేశానుసారం జరిగిన సమావేశంలో మండలి ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు , కన్వీనర్లు పులిచెర్ల వెంకటసుబ్బారెడ్డి, తోకల వెంకటేశ్వర్లు ,నరేష్ రాజు పాల్గొనడం జరిగింది.

# చంద్రపాడులో రైతులకు అవగాహన ర్యాలీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని చంద్రపాడు గ్రామంలో రైతులకు అవగాహన ర్యాలీ నిర్వించారు. సోదరులనుద్దేశించి చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్ 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను.


**CHIMAKURTHY MUNICIPALITY**

**E-Procurement tender notice No. 04/2024-25/CMC, 05/2024-25/CMC & 06/2024-25/CMC, 07/2024-25/CMC & 41/2023-24/CMC dt. 27.02.2025**

| Sl. no | Grant | IFB Notice No. | NAME OF THE WORK | EST Cost in Rs in lakhs |
|---|---|---|---|---|
| 1. | 15TH FC GRANT 2023-24 | 04/2024-25/CMC | Chimakurthy Municipality-15th FC-2023-24,Un-Tied Grant 1st Installment, Laying of CC Road from Gummadidala Nasaraiah House [Dr.No:-11-59] to Kotha Kummari Palem Main Road in 16th Ward of Chimakurthy Municipality. | 11.00 |
| 2. | 15TH FC GRANT 2023-24 | 05/2024-25/CMC | Chimakurthy Municipality-15th FC-2023-24,Un- Tied Grant 1st Installment, Construction of CC Drain from Gummadidala Nasaraiah House [Dr.No:-11-59] to Kotha Kummari palem Main Road in 16th Ward of Chimakurthy Municipality. | 5.28 |
| 3. | 15TH FC GRANT 2023-24 | 06/2024-25/CMC | Chimakurthy Municipality-15th FC-2023-24,Un-Tied Grant 1st Installment, Laying of CC Road from Guda Varalakshmamma House (Dr:- 118/1) to Elavara Sivaiah House (Dr:-6-5) in 12th Ward of Chimakurthy Municipality. | 21.00 |
| 4. | 15TH FC GRANT 2023-24 | 07/2024-25/CMC | Chimakurthy Municipality-15th FC-2023-24,Un-Tied Grant 1st Installment, Laying of CC Road from Unnam Hazarathaiah House (Dr:-13- 1) to Boddu Ramarao House (Dr:-13-6) in 13th ward of Chimakurthy Municipality. | 11.23 |
| | | | **TOTAL** | **48.51** |

| | | |
|---|---|---|
| Bid Document Download start Date | : | 28.02.2025 at 10.00 AM |
| Bid Document Download end Date | : | 15.03.2025 at 04.00 PM |
| Last Date & Time for Receipt of Bids | : | 15.03.2025 at 04.30 PM |
| Price Bid Opening Date | : | 15.03.2025 at 04.35 PM |

| Sl. no | Grant | IFB Notice No. | NAME OF THE WORK | EST Cost in Rs in lakhs |
|---|---|---|---|---|
| 1. | 15TH FC GRANT 2020-21 | 41/2023-24/CMC | Chimakurthy Municipality-15th FC-2020-21 (2nd Installment) Un-Tied Grant Construction of CC Drain (Out Fall) Near Hindu Burial Ground (Darsi Road) in ward No.01. | 8.00 |
| | | | **TOTAL** | **8.00** |

| | | |
|---|---|---|
| Bid Document Download start Date | : | 28.02.2025 at 10.00 AM |
| Bid Document Download end Date | : | 06.03.2025 at 04.00 PM |
| Last Date & Time for Receipt of Bids | : | 06.03.2025 at 04.30 PM |
| Price Bid Opening Date | : | 06.03.2025 at 04.35PM |

Further Details can be seen at 'e' procurment Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Chimakurthy Municipality, Chimakurthy, Andhra pradesh.

**Ph.8008559286**

**Commissioner,**
**Chimakurthy Municipality.**

# పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం మండలంలోని జరుగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటింగ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ముందుగా అడవుల దీవి (410) పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ శాతాన్ని అక్కడే ఉన్న అధకారులు, స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండలు విపరీతంగా ఉండటంతో పోలింగ్ కేంద్రం వద్ద త్రాగునీరు మరియు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటంతో తాసిల్దార్ షాకీర్ పాషాని అభినందించారు. నిజాంపట్నం (409) పోలింగ్ కేంద్రాం వద్దకు చేరుకుని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తో పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతాన్ని పెంచి విధంగా నాయకులు కృషి చేయాలి అన్నారు. ఓటు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నాయకులను అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అనగాని శివప్రసాద్, కృష్ణా డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతా నీ మురళీధర్ రావు ఉన్నారు.ఈ రెండు పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రారంభమైన దగ్గర నుండి సాయంత్రం ముగిసిసే వరకు అక్కడే ఉండి ఓటర్లను ఓట్లు వేసే దిశగా కృషి చసిన స్థానిక నాయకులు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట యాదవ్, నాయుడు గోపి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, నల్లపాటి ఎల్లయ్య,కూచిపూడి మోహన్ రావు, అడవులుదీవి సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్), దాసరి వెంకటేశ్వర్లు (డివిఆర్), సాగునీటి అధ్యక్షులు రాగం కళ్యాణ్, పరిశ నాగ కిషోర్, కేసన సాంబయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి కళ్యాణ, గండదీప, గ్రామోత్సవం







- మహాశివరాత్రికి భారీగా తరలివచ్చిన భక్త జనసందోహం
- ఈఓ నరసింహబాబుకు భక్తుల అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు బుధవారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం, గండదీపోత్సవం, పూలహంస వాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ ఆధ్వర్యంలో దేవస్థానంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ఉభయదాతలు స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువులను ప్రతిష్టించి అనంతరం వేదపండితుల అధ్వర్యంలో మేళతాళాల మధ్య వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణుమూర్తి నారాయణస్వామివార్లను భక్తుల గోవిందనామస్మరణలతో ప్రత్యేకంగా రకరకాల పూలతో అలంకరణ చేసిన హంసవాహనం మీద ప్రతిష్టించారు.ఈసందర్భంగా మహిళలు భక్తులు ఉదయం నుండి ఉపవాస దీక్షలతో అత్యంత వైభవంగా నిర్వహించే గండదీపోత్సవం కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు గోవిందజపం చేస్తూ దేవస్థానం నందు ప్రదక్షిణలు చేసి స్వామివారికి సమర్పించి మొక్కుబడులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల గండదీపాలతో దేవస్థానం ఆవరణ కార్తీకదీపాల వెలుగుల కాంతులు నెలకొన్నది. అనంతరం శ్రీదేవి భూదేవి మహావిష్ణువు శ్రీనారాయణస్వామి గ్రామోత్సవం సందర్భంగా ఉభయదాతలు మండలంలోని పెదగోగులపల్లె వాస్తవ్యులు మిరియం లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి దంపతులు, పడిదం వీరాస్వామి, అరుణ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించి మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో విద్యుత్ వెలుగులతో బాణసంచా పేలుళ్ల మధ్య మేళతాళాలు తప్పెట్లు భక్తుల గోవింద నామస్మరణలతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించి మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు సిఐ భీమానాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాగరణలో ఎరిక్షన్‌బాబు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా ముందుగా స్వామి అమ్మవార్లను ప్రత్యేక పూజలు పాల్గొని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం మహాశివరాత్రి తిరునాళ్ల మహెూత్సవాల్లో భాగంగా త్రిపురాంతకం మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన విద్యుత్ కాంతులతో ప్రభను ఏర్పాటు చేశారు. ఈ తిరునాళ్ల మహెూత్సవంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ప్రభ వర్ధకు పార్టీ శ్రేణులు ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్ బాబు త్రిపురాంతకం క్షేత్రంలోని ఉభయ దేవాల యాలను అభివృద్ధికి అభివృద్ధి పరిచేందుకు తాను ప్రత్యేక దృష్టి పెట్టి కట్టుకున్నానన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం, భక్తుల మనోభావాలకు తగిన విధంగా దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా మంజూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 50కోట్ల రూ పాయలతో నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్య క్రమాలను నిర్వహించామని యర్రగొండపాలెం నియో జకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు.

# వేమూరు నియోజకవర్గంలో 75 శాతం పోలింగ్





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజ కవర్గ పరిధిలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసి,మిగతా నియోజకవర్గాల కంటే అధిక శాతం పోలింగ్ నమోదయింది. ఐదు మండలాల్లో 75 శాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు వివరించారు.వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పార్టీ శ్రేణులను సమయుక్తపరచి బాపట్ల జిల్లాలోని వేమూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా ఉండాలని ఆదేశించి పార్టీ శ్రేణుల చేత పోల్ మేనేజ్మెంట్ చేయించడంలో సఫలీకృతులయ్యారు.దాదాపు నియోజకవర్గస్థాయిలో 73 శాతానికి పైగా ఓటింగ్ నమోదయినట్టు వివరించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ గం11ల వరకు మందకొడిగా సాగింది. అనంతరం ఒక దశలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బార్లు తీరే పరిస్థితి ఏర్పడింది.వేమూరులోని రెండు కేంద్రాల్లో 75.28 శాతం నమోదు కాగా,అమృతలూరు మండలంలో 80.71, చుండూరు మండలంలో 71.65, కొల్లూరు మండలంలో73.34,భట్టిప్రోలు మండలంలో ని 397,398 రెండు పోలింగ్ కేంద్రాలలో కలసి 73.36 శాతం ఓట్లు పోలింగ్ నమోద య్యాయి. నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుపుకోకుండా పటిష్ట బందోబస్తు మధ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది,కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతుదారులైన కూటమి పార్టీ శ్రేణులు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించి ఓటు వేయించడంలో సఫలీకృతులయ్యారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి మండల కేంద్రంలో జరిగిన పోలింగ్ స్టేషన్లను బాపట్ల ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆనందబాబు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని రెండు మార్లు వచ్చి పోలింగ్ సరళిని పరిశీలించారు.

# టీడిపి బలోపేతానికి సమిష్టిగా పనిచేద్దాం




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా సమిష్టిగా పనిచేద్దాం అని కనిగిరి ఎమ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డి బూత్ ఇన్చార్జ్‌లకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిం దన్నారు. సభ్యత్వం కార్డు ఉన్న వారికే పదవులు దక్కు తాయని తెలిపారు .సభ్యత్వం కార్డు ఉన్న వారికి ప్రమా ద భీమా కూడా ఉందని చెప్పారు .సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేయాలని తెలిపారు .కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దుకుందాం అని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యత్వం పొందిన వారందరికీ కార్డులు పంపించడం జరిగిందన్నారు .సభ్యత్వం చేసుకున్న సభ్యులకు వెంటనే అందజేయాలని తెలిపారు. మం డల పార్టీ అధ్య క్షులు పర్యవేక్షణలో సభ్యత్వం పొందిన వారికి కార్డులు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువ త అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్య క్షులు నంబుల వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన వెంగ య్య, సాని కొమ్ము తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నాయ కులు రాచ మళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరె డ్డి, ఉప్పల పాటి హరిబాబు, గాయం తిరుపతిరెడ్డి, షేక్ అహ్మద్, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చింతలపూడి తిరు పాలు, కె.మారుతీ కుమార్, కొట్టే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోన దేవస్థానం ఆదాయం రూ.2,95,361లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుంద రరాజు (చైర్మన్) ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మహాశివరాత్రి ప్రత్యేక అధికారి సుబ్బారావు సమక్షంలో హుండీల లెక్కింపు నిర్వహించగా ఆదాయం 2,95,361 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు జలపాతం వద్ద దేవస్థానంలలో శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాల దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఇఓ వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణ చేసి విజయవంతంగా మహాశివరాత్రి నిర్వహించినట్లు పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# కనుల పండువగా వీరభద్రుడు స్వామి నగరోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: కన్నులు పండుగగా వీరభద్రస్వామి నగరోత్సవంను భక్తులు నిర్వహించారు. దర్శి పట్నంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం ఉదయం వరకు వీరభద్రుని నగరోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దర్శి నగర్ పంచాయతీ వెలమ శ్రేయోభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వెలమవారి వీధిలో వీరభద్రునికి జాతీ ప్రభకట్టుకొని, భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించుకొని, వీరభద్రుని జాతిప్రభ దర్శి పట్నంలోని పురవీధులలో ఊరేగింపు ను నిర్వహించారు.వెలమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా కోలాటం, కళాకారులబృందం కోలాటం వేసుకుంటూ ముందు నడవగా వీరభద్రుని జాతీప్రభతో నగరోత్సవం జరిగింది. భక్తులు వీరభద్రుని వీర ఖడ్గం చేత భూని, వీరభద్రుని పద్యాలు పాడుతూ, భక్తులు చేతులు పైన, తల పైన, గొంతులో నారసాలు పొడుచుకుంటూ శరభ, శరభ అంటూ, భాజా భజంత్రీలతో, డీజే మైక్ సెట్‌లతో, కనులు విందుగా నగరోత్సవము నిర్వహించారు. ఈ నగరోత్సవం వెలమ వారి వీధి నుండి బయలుదేరి, అద్దంకి రోడ్డు వినాయక స్వామిగుడి, శివాలయం బజారు, పుచ్చల మెట్ట, ఏకలవ్య నగర్, తదితర ప్రాంతాలలో నగరోత్సవము నిర్వహించారు.

# కాలభైరవస్వామికి ప్రత్యేక పూజలు





పంగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పంగులూరు గ్రామంలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో క్షేత్రపాలకుడు కాలభైరవ స్వామి వారికి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవ స్వామి వారిని విశేషంగా పంచామృత సహిత విశేష ద్రవ్యములతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరము కూష్మాండ దీపములనువెలిగించి మహానివేదన మంగళహారతులు సమర్పించారు. ఈ అభిషేక కార్యక్రమము స్వామివారి దేవస్థానంలో అమావాస్య రోజున గ్రామస్తుల సహాయ సహకారంతో నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత. భీమలింగేశ్వర స్వామి వారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు చందలూరి సునీల్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందలూరి వెంకట్రావు, జాగర్లమూడి సుబ్బారావు, చందలూరు భరత్, గ్రామస్తులు, పలువురు దంపతులు కాలభైరవస్వామికి పూజలు నిర్వహించారు.

# శ్రీశైల క్షేత్రంలో వ్యాఖ్యాతగా పొన్నూరు శ్రీనివాసులు

ఒంగోలు, మేజర్న్యూస్ :

దేశంలోని శైవక్షేత్రాల్లో ఎక్కడ జరగిన విధంగా భూకైలాసం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రం మాత్రమే పాగాలంకరణ కార్యక్రమం జరుగుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి జరిగే పాగాలంకరణ మహోత్సవంలో ఆయన వ్యాఖ్యాతగా పాల్గొని శివతత్వం, శివరాధన వల్ల కలిగే ఫలితాలు, శ్రీశైల మహత్యం గురించి వివరించినట్లు తెలిపారు.



కార్యక్రమంలో తనతో పాటు ప్రముఖ వ్యాఖ్యతలు మహంతయ్య, హయగ్రీవాచార్యులు, గొగ్గి బలరామాచార్యులు పాల్గొని లింగోద్భవం, శివపార్వతుల కల్యాణం, నాలుగు యుగాలలో శివారాధన తదితర అంశాలపై వ్యాఖానం చేశారు. శివరాత్రి మహోత్సవాల స్పెషల్ అధికారి చంద్రశేఖర ఆజాద్ అనుసంధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుట్టే పంచాంగ రచయిత బుట్టే వీరభద్ర దైవ్న, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ మెంబరు మఠం విరూపాక్షయ్య పాల్గొని మాట్లాడారు. శ్రీశైల దేవస్థానం ఇ.ఒ ఎం.శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ ఎడిటర్ అనిల్కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా బ్రహ్మాచార్యులు వ్యవహరించారు. తనకు వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైలం దేవస్థానం వారికి పొన్నూరు వేంకట శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# టిడిపి కోటి సభ్యత్వాలతో ముందుకు వెళుతుంది: ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో ముందుకు పోతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ కార్డులను నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లాంచనంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు 50వేల పై చిలుకు దాటడం హర్షనీయమన్నారు. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల మద్దతు తెలుగుదేశం పార్టీకి ఉన్నదని, దీనికి సంకేతమే రాష్ట్రంలో కోటి సభ్యత్వాల నమోదని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, తెదేపా సీనియర్ నాయకులు వడ్లమూడి సురేష్, నెల్లూరు జిల్లా టెలికం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి, రఫీ, సిహెచ్ కొండయ్య, పొడపాటి మహేష్, సాయి,ముచ్చు శ్రీను ,వెంకటరావు,పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలోని అన్న క్యాంటీన్ను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్లోని ఆహార నాణ్యతను పరిశీలించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి ఫుడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ ను ఎన్ని గంటలకు తెరుస్తున్నారని, అక్కడికి వచ్చిన ప్రజల అభిప్రాయాలను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ కృష్ణ అడిగి తెలుసుకున్నారు. జెసి వెంట మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, తహసిల్దార్ బ్రహ్మయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు

-మొదటి బహుమతిని కైవసం చేసుకున్న వైజాగ్ టీం



పొదిలి, మేజర్న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక దర్శి రోడ్డులోని ఆర్టీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు గురువారంతో ముగిశాయి. గురువారం జరిగిన హోరాహోరీ పోటీల్లో వైజాగ్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో విజయనగరం, మూడో స్థానంలో ప్రకాశం, నాలుగో స్థానంలో చిత్తూరు జట్లు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన వైజాగ్ టీంకు మండల బైక్ యూనియన్ ప్రెసిడెంట్ యుద్ధం శ్రీను రూ.30వేల నగదును అందించారు. ఆముదాలపల్లి జనసేన నాయకులు దరిమడుగు రమేష్ రెండో స్థానంలో నిలిచిన విజయనగరం టీంకు రూ.20వేల నగదు అందజేశారు. మూడవ నాలుగవ స్థానంలో నిలిచిన ప్రకాశం చిత్తూరు టీములకు రాంనగర్కు చెందిన జనసేన పార్టీ నాయకులు మారాబత్తిన స్వాములు రూ.15000, పదివేల నగదును అందజేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లును ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.



# డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ చంద్రమోహన్లకు నాగభైరవ సాహిత్య పురస్కారాలు ప్రదానం



ఒంగోలు, మేజర్న్యూస్ : ప్రముఖ సాహితీవేత్త,జాతీయ కవి,కవిరత్న కీ.శే డా. నాగభైరవ కోటేశ్వరరావు పేరిట ప్రతి సంవత్సరం ఇచ్చే సాహిత్య ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ గురువారం సాయంత్రం గుంటూరు జిల్లా బృందావనగార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక మీద జరిగింది.ఈకార్యక్రమాన్ని నాగభైరవ పురస్కార కమిటీ చైర్మన్ సరస్వతీపుత్ర,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈసాహిత్య పురస్కార సభకు ప్రముఖ వైద్యులు, న్యాయవాది రచయిత డా.జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ జగత్తులో తనదంటూ బలమైన ముద్ర వేసిన కవి,అసలు సిసలైన తెలుగు నుడికారానికి,తెలుగు భాషకు చెరగని నిలువెత్తు సంతకం డా.నాగభైరవ అని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాంతా కళాశాల అధినేత శ్రీ పెంట్యాల శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ నాగభైరవ కవిగా సామాజిక ప్రయోజనాన్ని ఆశిస్తూ, నేటి తరానికి ఉపయోగపడే సాహిత్య సృజన చేశారని చెప్పారు. ప్రముఖ సాహితీవేత్త డా.నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ అన్నయ్య నాగభైరవతో తనకు గల అనుబంధాన్ని ,అనుభవాలను తెలియజేశారు. సభలో ముందుగా దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేశారు. మరో అతిథిగా పాల్గొన్న నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ పురస్కార గ్రహీత అంకమ్మరావు సాహిత్య ప్రస్థానం గురించి, ప్రముఖ రచయిత మోదుగుల రవికృష్ణ శెట్లెం చంద్ర మోహన్ గురించి సంక్షిప్తంగా సభకు పరిచయం చేశారు. ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు తన అభ్యుదయ గేయాలతో సభను అలరించారు.అనంతరం నిర్వాహకులు అతిథులు అందరి చేతులు మీదుగా ప్రముఖ సాహితీవేత్త, నటులు, కళా మిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావును, రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డా.శెట్లెంచంద్ర మోహన్లను నాగభైరవ సాహిత్య పురస్కారాలతో ఘనంగా సత్కరించి, నగదు బహుమతులను అందజేశారు.

# రామతీర్థంలో నేత్రపర్వంగా స్వామివారి కల్యాణం

చీమకుర్తి, మేజరన్యూస్: దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ గంగా బాల త్రిపుర సుందరి సమేత మోక్ష రామలింగేశ్వర స్వామి కళ్యాణం వేద మంత్రోచ్ఛారణ నడుమ నేత్రపర్వంగా కొనసాగింది. పట్టు వస్త్రాలతో సర్వాలంకరణ శోభితులైన శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత మోక్ష రామలింగేశ్వర స్వాముల కళ్యాణాన్ని అశేష భక్తజనం తిలకించి పులకించారు. కళ్యాణం అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను మేళ తాళాలతో ఊరేగించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు మరియు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## స్వామి వారికి ఆభరణాలు సమర్పించిన శంకరరావు దంపతులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన శ్రీ బాలాత్రిపుర దేవి సమేత హేమవిత లేశ్వర స్వామి వారి కళ్యాణ ఘడియలలో గ్రామానికిచెందిన కుంచె శంకరరావు-రామకోటేశ్వరమ్మ దంపతులు స్వామి వారికి అమ్మవారికి రెండు వెండి హారాల ను సమర్పించారు.ఈ సందర్భంగా స్వా మివారి కల్యాణ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ శంక రరావు దంపతులకుమార్తె సూర వాణి-కోటేష్ దంపతులు సమకూర్చిన ద్రవ్యంతో వెండి వస్తువులు చేయించి స్వామి వారికి సమర్పించడం జరిగిందని వెంకటేశ్వర రావు అన్నారు. అనంతరం శ్యామివారికి అభరణాలను అలంకరించారు.

## నేడు దర్జీల ఆధ్వర్యంలో ఇలియాస్ హెూ పుట్టినరోజు వేడుకలు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల దర్జీల ఆధ్వర్యంలో కుట్టు మిషన్ సృష్టికర్త ఇలియాస్ హెూ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించ నున్నట్లు మండల దర్జీల అసోసియేషన్ అధ్యక్షులు ప్రిన్స్ టైలర్ ఇస్మాయిల్ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలియాస్ హెూ కుట్టుమిషన్ కనిపెట్టి అనేకమందికి జీవనోపాధిని కల్పించాలని అటువంటి మహెూన్నత వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం తమ విధి అని ఆయన పేర్కొన్నారు భట్టిప్రోలులో జరిగే ఈ కార్యక్రమానికి మండల పరిధి లోని దర్జీలందరూ రావాలని ఆయన కోరారు.

## సంఘమేశ్వరస్వామి కల్యాణోత్సవంలో సర్పంచ్ పందిళ్ళ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజు పాలెం గ్రామంలో కూడలి సంఘమేశ్వర స్వామి దేవ స్థానం నందు బుధవారం రాత్రి మహాశివరాత్రి సందర్భం గా జరిగిన కళ్యాణోత్సవంలో గ్రామసర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య దంపతులు, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా ముం దుగా దేవస్థానం విశేష పూజలు నిర్వహించి సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై శివపార్వతులను ప్రతిష్టించి వేదపండితుల మంత్రోచ్ఛరణలు మేళతాళాలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణస్వామి ఆలయంలో మద్దుల శ్రీనివాసులు పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారా యణ స్వామి ఆలయంలో శ్రీ ఆదిత్య, రత్నం విద్యా సంస్థల కరస్పాం డెంట్ మద్దుల శ్రీనివాసులు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మద్దుల శ్రీనివాసులు సతీమణి మద్దుల లక్ష్మి కుమారిలను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డయాలసిస్ సెంటర్‌కు రూ.50వేలు విరాళం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజాసేవ,ప్రజాసేవ లక్ష్యంగా దాతృత్వంలో ఆదర్శంగా నిలుస్తున్న మండలం లోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు,మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రపూర్,మహారాష్ట్ర) కనిగిరి ప్రభుత్వాసుపత్రి డయాలిసిస్ సెంటర్ ఆధునీకరణకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి రూ.50వేలు నగదు అందజేశారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఎమ్మెల్యే ఉగ్రను బడేనాయబ్ రసూల్ కలిశారు. ఈ సందర్భంగా సమాజసేవలు దాతృత్వంలో ఆదర్శంగా నిలిచి మండలంలో టిడిపి అభివృద్ధికి కృషిచేసి ఎమ్మెల్యేగా తన గెలుపుతో ముఖ్యపాత్ర పోషించినందుకు అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే ఆస్పత్రి డయాలిసిస్ కేంద్రానికి



సహకరించినందుకు బడేనాయబ్ రసూల్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసినవారిలో బడేనాయబ్ రసూల్, షేక్ ఖలీల్ బ్రదర్స్, విశ్రాంత ఉపాధ్యాయుడు పి.వి.కృష్ణమోహన్, ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, వీరభద్రపురం నాయబ్ రసూల్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములలో ఆక్రమణలు తొలగించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ భూములలో ఆక్రమణలు తొలగించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ రీ సర్వేలో మొదటగా విలేజ్ బౌండరీ, బ్లాక్ బౌండరీ పూర్తి చేసిన తర్వాత మాత్రమే పట్టా భూముల గ్రౌండ్ ట్రూ తింగ్ పని మొదలు పెట్టాలని తెలిపారు. పట్టాదారుల సమక్షంలో మాత్రమే సర్వే చేయాలని హైదరాబాద్, బెంగళూరు తదితరుల సుదూర ప్రాంతంలో నివసిస్తున్న రైతుల



వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని వారికి వాట్సప్ ద్వారా సమాచారం అందించి వారిని రీ సర్వేలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆం జనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రీ సర్వే బృందాలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మా గ్రామంలో సమస్యలను పరిష్కరించండి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని చాపలమడుగు గ్రామంలోని ఎంపియుపి స్కూల్ కాంపౌండ్ వాల్‌ను కొంతమంది ఆక్రమణదారులు అన్యాయంగా ఆక్రమించారని ఈ విషయంపై అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని విచారణ జరిపి ఆక్రమణలు తొలగించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరుతూ సర్పంచ్ సత్తిరెడ్డి చాపలమడుగు వస్తున్న జిల్లా కలెక్టర్ వాహనాన్ని ఆపి ఆమెకు అర్జీ అందజేశారు. అలాగే గ్రామంలో మంచి నీటి సమస్య ఎక్కువగా ఉందని నీటికోసం గ్రామస్తులు అల్లాడిపోతున్నారని కలెక్టర్‌కు వివరించి చెప్పారు. అలాగే జిల్లా కలెక్టరు అయిన తమరు వస్తున్నట్లు గ్రామ ప్రథమ పౌరుడను గ్రామ సర్పంచ్ అయిన



నాకు కనీసం సమాచారకూడ ఇవ్వలేదని చాపలమడుగు గ్రామ సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి కలెక్టర్ అన్సారియాకు అర్జీ రూపంలో ఇచ్చి తెలిపారు.

# నందనవనం సచివాలయంలో సమయపాలన లేని సిబ్బంది

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో సచివాలయం వ్యవస్థ ఉన్నప్పటికీ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలనకు ఆమడ దూరంలో ఉంది. ప్రతి సచివాలయంలో 11 శాఖలు కేటాయించింది. అయితే గురువారం సచివాలయం కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సందర్శించగా అక్కడ ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీస్ వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే కనిపించారు. మిగిలిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. 11 శాఖలుగాను మిగిలిన శాఖలు ఎక్కడని వెల్ఫేర్ అసిస్టెంట్ను ప్రశ్నించగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ మెడికల్ లీవ్ పిఎస్ సెలవు సర్వేలు రీ సర్వేలో వెళ్ళినట్టు ఏఎన్ఎం వ్యాక్సిన్ కార్యక్రమంలో ఉన్నట్టు అగ్రికల్చర్ పోస్ట్ ఇక్కడ ఖాళీ విఆర్ఓ పోస్ట్ కూడా ఇక్కడ ఖాళీగా ఉన్నట్టు ఆమె



సమాధానం ఇచ్చారు. అయితే అర్జీదారులు తమ సమస్యలను వినిపించుకునేందుకు ఆయా శాఖ అధికారులు సంపాదించాను వస్తే అక్కడ ఆయా శాఖ అధికారి లేకపోవడంతో వెనకకు తిరిగి వెళ్లారు. ఈ విషయంపై ఎంపీడీవో ఎంవి రమణమూర్తిని వివరణ కోరగా తనకు తెలియదని సమాధానం ఇచ్చారు.

# అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్నం భోజనానికి బ్రేక్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాలతో వసతులు కల్పిస్తూ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేస్తుంటే ఇక్కడ అవినీరుగారి పోతున్నాయని విమర్శలకు నిదర్శనం. అందులో భాగంగా జరుగుమల్లి సెక్టార్ పరిధిలో గురువారం చింతలపాలెం అంగన్వాడి సెంటర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కేంద్రం వద్ద ఆయా మాత్రమే కనిపించింది. పిల్లలు మాత్రం లేరు జంపయ్యారు మధ్యాహ్నం భోజనం కూడా బ్రేక్ పడింది. అంగన్వాడి కార్యకర్త మాత్రం సెక్టార్ మీటింగ్ వెళ్లినట్టు సమాచారం ఈనెల 18వ తేదీ నుంచి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వం కల్పించింది. అయితే ఈ శిక్షణ నేర్చుకున్న అంశాలను మూడునాళ్ళ ముచ్చటగా తయారై ంది. ఈ విషయంపై ఐసిడిఎస్ సిడిపిఓ కే.మల్లేశ్వరిని అక్కడున్న ఆయా చేత ఫోన్లో సంప్రదించగా మధ్యాహ్నం



భోజనం వండలేదని పిల్లలు వచ్చి అలా వెళ్ళిపోయారని ఆమె ఫోన్లో సమాధానం ఇచ్చింది. దీంతో సిడిపిఓ అంగన్వాడి సెంటర్లో పిల్లలు లేకుండా మధ్యాహ్నం భోజనం బ్రేక్ కారకురాలను పై చర్యలు తీసుకుంటామని సిడిపిఓ వివరణ ఇచ్చారు ఏది ఏమైనప్పటికీ కేంద్రాలపై సూపర్వైజ ర్ల తనిఖీలు ఏమాత్రం చేస్తున్నారో దీన్ని బట్టి అర్థమవు తుందని అంగన్వాడి సెంటర్లపై పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం కోల్పోయే పరిస్థితి దారితీస్తుందని చెప్పుకోవచ్చు.

## బ్లాక్‌లో బహిరంగ మద్యం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని వేటపాలెం గ్రామంలో సెంటర్ సమీపంలోని వైన్స్ షాపు వీధిలో ప్రతి రోజు తెల్లవారుజామునే మద్యం అమ్మ కాలు జోరుగా సాగుతున్నాయి. ఉద యం 7 గంటలకే కొందరు వ్యక్తులు అక్రమంగా వైన్ షాప్ వీధిలో మద్యం అమ్మకాలు చేస్తుంటే కొనుగోలు చేసిన వారు అక్కడే అరుగులపై కూర్చొని మద్యం సేవిస్తున్నారు. ఆ సమయంలో పాదచారులు, మహిళలు, పిల్లలు ఆ దారిన వెల్లుటకు భయపడుతున్న పరి స్థితి. వైన్ షాపు 10 గంటల తరువాత తెరవవలసి ఉన్నప్పటికీ, కొందరు సమ యానికి ముందే మద్యం సరఫరా చేసి ఎక్కువ ధరలకు అమ్మకాలు నిర్వహిస్తు న్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలా పాలు చేపట్టకుండా ఎక్సైజ్ వారు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## గంగా హైస్కూల్ విద్యార్థి అబాకస్‌లో ప్రభంజనం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగిన అబాకస్ కాంపింటేషన్‌లో విజ యం సాధించిన మండలంలోని తూ ర్పు గంగవరం గ్రామంలోని గంగా హైస్కూల్ విద్యార్థి పాలామ్ కుషాంక్ రెడ్డి, అనీల్ రెడ్డి సెక్రటరీ, కరెస్పాండెంట్ రావులపల్లి లక్ష్మీ నారాయణ, డైరెక్టర్ చిన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి విద్యార్థిని అభినందించారు.

## ముగిసిన మహా కుంభమేళా



మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రపంచం లోనే అతిపెద్ద ఆధ్మాతిక వేడుక మహా కుంభమే ళా ముగిసి ంది. గంగ, యము న, సరస్వతీ నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌కు చివరి రోజైన బుధవారం మహా శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని భక్తులు పోటె త్తారు. కాగా మహాకుంభమేళా ముగింపు సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి మాట్లా డుతూ మహా కుంభమేళాను గతం కంటే భిన్నంగా ఈసారి నిర్వహించి దిగ్విజయంగా ముగించారని ప్రభుత్వ పెద్దలను ఆయ న కొనియాడారు. ఈ మహా యజ్ఞాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కి ప్రత్యేకంగా ధన్య వాదాలు. అలాగే హెూం మంత్రి అమిత్ షాకి బిజెపి జాతీయ అధ్య క్షులు జేపీ నడ్డాకి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. మరోవైపు ముఖ్యంగా 45 రోజులపాటు 65 కోట్ల మంది భక్తులు వచ్చినా కూడా పారిశుధ్యం పరంగా ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ఎప్పటికప్పుడు ప్రదేశా లను శుభ్రంగా ఉంచిన పారిశుధ్య కార్మి కులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి పారు. మహా కుంభమేళాను ఘనంగా విజయవంతం చేసిన ప్రతి హిందూ బం ధువుకు నా పాదాభివందనం అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



## నిర్మామహేశ్వరస్వామిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ పార్వతీ సమేత నిర్మామేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వరికుంట్ల అనిల్ దంపతులకు దేవాదాయశాఖ ఈవో నర్రా నారాయణరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరిని కలసిన అపిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఒంగోలు జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు పివి శివా రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఒంగోలు విష్ణు ప్రియ కన్వెన్షన్‌లో కార్యక్రమానికి, జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయానికి వచ్చి పార్టీ నాయకులను కలవడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరిని గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ పార్టీ కార్యక్రమాలు, పార్టీ చేరికలు, పట్టణ కార్యవర్గ సభ్యులు నియామకం, పట్టణ బూత్ అధ్యక్షులు నియామకం గురించి వివరించారు.

## తప్పిన ప్రమాదం

### హరిహరక్షేత్రం వద్ద కూలిన చెట్టు



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలోని హరి హరక్షేత్రం వద్ద ఒంగోలు కర్నూలు రహదారిపై గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో చింత చెట్టు కూలింది. రహదారిపై చింత చెట్టు కూలిన సమయంలో ఎటువంటి ట్రాఫిక్ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. చింతచెట్టుకు ఉన్న చింతకాయల కోసం పోటీపడ్డారు. చింత చెట్టు రోడ్డుకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

## ఎమ్మెల్యే ముత్తుములను కలిసిన కమిషనర్ శ్రీనివాసులు



గిద్దలూరు, మేజర్ న్యూస్: నగర పంచాయతీనకు నూతనముగా వచ్చిన కమిషనర్ ఐ.శ్రీనివాసులు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు.

# స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎన్‌జిఓల పాత్ర కీలకం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థిరమైన అభివృద్ధి లక్ష్య సాధనలో ఎన్జీఓల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ అన్నారు. గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైష్ణవి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎన్‌జిఓ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయవాది, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎన్‌జిఓలు(ప్రభుత్వేతర సంస్థలు) దేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే సామాజిక మార్పులలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. కరోనా, తుఫాన్ వంటి విపత్తుకాలంలో స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివని వారి సేవలను అభినందించారు. నేటి యువత రేపటి నాయకులు మాత్రమే కాదని వారు నేటి మార్పుకు స్వచ్ఛందంగా నాంది పలకాలని అన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేడు ప్రభుత్వాలు తీసుకునే చర్యలపైనే తమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని యువత అర్థం చేసుకొని సామాజిక సేవలో యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి, కొనకనమిట్ల స్టేషన్‌లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ గురువారం పొదిలి, కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ వ్యూహాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పొదిలి పోలీస్ స్టేషన్ను సందర్శించి పెండింగ్లో ఉన్న కేసులు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే నేర నియంత్రణ కోసం పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న సర్కిల్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. తదుపరి నిమ్మ మహేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి పర్వదినము సందర్భంగా జరుగుతున్న శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామీ రథోత్సవం సందర్భంగా దేవాలయం వద్ద భద్రత మరియు బందోబస్త్ ఏర్పాట్లపై స్వయంగా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి బి. లక్ష్మీనారాయణ, ఎస్ బి సిఐ రాఘవేంద్ర, సిఐ టి.వెంకటేశ్వర్లు , ఎస్సై వి.వేమన, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వందమంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 10 వేలు విలువ కలిగిన పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ ఎరేజర్లు, పౌచెస్ మొదలైన పరీక్ష సామగ్రిని గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేస్తున్న సివిక్స్ అధ్యాపకులు చక్కా చెన్న కేశవులు సౌజన్యంతో వీటిని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ శనివారం నుంచి మొదటి సంవత్సరం, సోమవారం నుంచి రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలను దృఢ చిత్తంతో ఒత్తిడికి గురి కాకుండా రాయాలని అభిలాషించారు. పరీక్ష కేంద్రానికి 8.30 గంటలకు చేరుకుంటే మనసులో ఆందోళన తగ్గుతుందన్నారు. పరీక్ష సామాగ్రి దాత సివిక్స్ అధ్యాపకులు చెన్న కేశవులు విద్యార్థులకు ఈ సమయంలో ప్రోత్సాహకరంగా అందించడం అభినందనీయమని, కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు షేక్ కాసిం పీరా, కుమ్మరకుంట సురేష్, వి.రామరాజు, కోటి సాహెబ్, పివి రమణ, గురవమ్మ, సాయి, ఉమ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విశేష ఆకర్షణగా చిన్నారుల నృత్యప్రదర్శన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి నారాయణస్వామి దేవస్థానం సమీపంలోని రెడ్ల సంక్షేమ సంఘంలో కోవిలంపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి వెంగళరెడ్డి, నారాయణస్వామి ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలుకు చెందిన చందు అకాడమీ డ్యాన్స్ చిన్నారుల నృత్యప్రదర్శన పలువురిని విశేషంగా ఆకర్షించింది.ఈసందర్భంగా చిన్నారులు జానపద, పౌరాణిక గీతాలకు నృత్యం చేస్తూ సీతా రాముల కళ్యాణం ప్రదర్శన అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్లసంక్షేమ సంఘం ప్రతినిధులు చందు అకాడమీ ప్రతినిధులను చిన్నారులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు దుగ్గిరెడ్డి బ్రదర్స్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసిపి జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్) ఎంపిటిసి ముడుమాల నారాయణరెడ్డి, రెడ్డిసంక్షేమ సంఘం ప్రతినిధులు అమడసాని బాలకేశవరెడ్డి, దొనపాటి మోహనరెడ్డి, సర్పంచ్ చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతులంతా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: బైటమంజులూరు, ముప్పవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడి సాధించాలని మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయనక మందులు విశేషాలు లేని పంటలు పండించి ఆరోగ్యంగా ఉండొచ్చని సుబ్బారెడ్డి తెలిపారు. 2024-25 కాలానికి సంబంధించి పంట నమోదు కార్యక్రమం మార్చి మూడున ముగుస్తుందని, ఇంకా పంట నమోదు చేయించుకోకుండా ఉన్న రైతు సోదరులు వెంటనే మీ రైతు సేవ కేంద్ర అధికారులను సంప్రదించి వంట నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయకులు పృథ్వి,దిల్జా, రైతులు పాల్గొన్నారు

## దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ1,00,116లు విరాళం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి దరిశి మండలం తిమ్మాయిపాలెం (మోటుపల్లి) వాస్తవ్యులు గోను లక్ష్మీనారాయణరెడ్డి, పద్మావతి దంపతులు రూ.1,00,116లు విరాళంను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు గోను లక్ష్మీనారాయణరెడ్డి పద్మావతి దంపతులు కుటుంబ సభ్యులు, ఇఓ గిరి రాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## గునుపూడి వరలక్ష్మమ్మ, సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం



పొదిలి,మేజర్‌న్యూస్: శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం సంధర్భంగా గునుపూడి వరలక్ష్మమ్మ, సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు, గునుపూడి లక్ష్మితాయారమ్మ, చెంచయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక చిన్నబస్టాండ్లోని గోపాల క్రిష్ణా డాల్ మిల్లో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిసి సుబ్బారావు, గునుపూడి మధుసూదన్ లు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దానాలన్నింటిలో అన్నదానం ఎంతో గొప్పదని, రథోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గునుపూడి భాస్కర్, జీసి సుబ్బారావు, గునుపూడి మధులను ప్రత్యేకంగా అభినందించారు.

## కూటమికే ప్రజా మద్దతు.. ప్రగతి వైపే గ్రాడ్యుయేట్లు: మంత్రి అనగాని

**మొదటి పేజీ తరువాయి** వినియోగించుకోవాలని కోరారు. కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమన్నారు. అసెంబ్లీ సమావేశాలలో జగన్మోహన్‌రెడ్డి అవలంభిస్తున్న విధానాల పట్ల మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ప్రజాహితం కోరే నాయకుడైతే ప్రజా సమస్యలపై పోరాడేవారన్నారు. తన స్వార్థం కోసం రాజకీయాలను ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా ప్రజలు గౌరవప్రదంగా ఇస్తారు, కానీ పదేపదే ప్రతిపక్ష హోదా కావాలంటూ అసెంబ్లీ సమావేశాలలో అల్లరి చేయటం తగదన్నారు. ప్రతిపక్ష హోదా వంశపారంపర్యం కాదని హితబోధ చేశారు. ప్రజా బలం లేనిదే, ప్రతిపక్ష హోదా రాదన్నారు. ప్రజలకు మంచి చేయాలని ఆలోచన ఉంటే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించవచ్చు అన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అసెంబ్లీకి వచ్చే ఆలోచన లేదని అందుకే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాహితం కోరి రాష్ట్ర అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడాలి కానీ వ్యక్తిగత ధూషణలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని ప్రచారం చేయటం మూర్ఖత్వం అన్నారు. ఎవరు చేసిన పాపాలు వారిని వెంటాడుతాయని, చట్టం ఎవరికి చుట్టం కాదని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వివరించారు. కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు తాత ఏడుకొండలు, పంతాలు సాయి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ అజయ్ బాబు, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే ఫిర్యాదు చేయండి: కలెక్టర్ వెంకటమురళి

**మొదటి పేజీ తరువాయి** గ్రాడ్యుయేట్ అభ్యర్థులను అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లో ఎంత సమయం పడుతుందని ఆరా తీశారు. అయితే ఒక ఓటరు దాదాపు అరగంట సమయం పడుతుందని చెప్పడంతో వెంటనే జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న అధికారులకు తగిన సూచనలు చేసి పోలింగ్ ప్రక్రియ వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. ఎక్కడ ఏ విధమైన ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఓటర్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పోలింగ్ ముగిసేంతవరకు అధికారులు ఓటర్లకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.





# రథంపై ఊరేగిన ఆదిదంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: ఓం నమశ్శివాయ, హరహర మహదేవ శంభో అంటూ భక్తుల జయజయ ధ్వానాల మధ్య శ్రీ నిర్మమహేశ్వర స్వామి రథోత్సవం గురువారం వైభంగా జరిగింది. ఆలయ మాజీ ఛైర్మన్, శాశ్వత ఉభయదాత సామంతపూడి నాగేశ్వరరావు, లలితకుమారి దంపతులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ఉలవా గోపి, తహసీల్దార్ ఎంవి క్రిష్ణారెడ్డి, సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి.వేమనలను స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, ఈవో నర్రా నారాయణరెడ్డిలు మేళతాళాలతో ఉరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అంతకు ముందుగా ఉభయదాతలను ఊరేగింపుగా దేవాలయం వరకు తోడ్కొనివచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల వేణుగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథం ముందు కుంభం పోసి ప్రత్యేక ఆహ్వానితులు కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథంపై నగరోత్సాహానికి వచ్చిన నిర్మమహేశ్వరుడికి భక్తులు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు సమర్పించి, హారతులిచ్చారు. నాగేశ్వరరావు రథంపై నుంచి చేస్తున్న సూచనలు, జాగ్రత్తలకు అనుగుణంగా భక్తులు రథాన్ని ముందకు నడిపించారు. హరహర మహాదేవ అంటూ భక్తులు చేసిన నినాదాలు పొదిలి పురవీధుల్లో మిన్నంటాయి. రాష్ట్ర నలు మూలల నుంచి వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీ ఏఆర్ దామోదర్







పర్యవేక్షించారు. దర్శి డిఎస్పీ బి.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో పొదిలి, త్రిపురాంతకం సిఐలు టి.వెంకటేశ్వర్లు, హసన్ పర్యవేక్షణలో పొదిలి, తర్లుపాడు, దర్శి, ముండ్లమూరు, కురిచేడు, దొనకొండ ఎస్ఐలు వి.వేమన, బ్రహ్మానాయుడు, మురళి, నాగరాజు, శివ, త్యాగరాజులు రథోత్సవం విజయవంతంగా జరిగేలా చూశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ ఉలవా గోపి, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర బిసి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, వెలుగోలు వెంకటేశ్వర్లు, మల్లవరం మాజీ సర్పంచ్ వెంకట్రావ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామలా మల్లికార్జున, ఆముదాలపల్లి వార్డు సభ్యులు ఎస్ సురేష్,మండల యువ నాయకులు ఇనిమిరెడ్డి వెంకటరెడ్డి, దోర్జాల అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాస్, మద్దు శ్రీనివాసులు, మువ్వల పార్థసారధి, వైకాపా రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ జి.కోటేశ్వరీ శ్రీనివాస్, మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాలు రమేష్,పొదిలి తాలూకా ఆర్ఎంపిల సంఘం అధ్యక్షులు యర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరశింహారావు, వైకాపా యువనాయకులు ఏ.ట.ప్రసాద్‌యాదవ్, మాజీ జడ్పిటిసి వి.సాయిరాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







## కట్టుకథలు చెప్పడం మానుకోండి

**మొదటి పేజీ తరువాయి** చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా లో సహేతుకత ఉండాలని చెప్పారు. ఈ నీటి సరఫరాలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు.

### పి-4 సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్, అదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా



చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించకుండా కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, ఆధార్ కార్డు లేని బాలలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను మంజూరు చేసేలా తీసుకోవలసిన చర్యలను కూడా వేగవంతం చేయాలని చెప్పారు. దీనికి ముందుగా ఎర్రగొండపాలెంలోని రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ ప్లాంట్ సామర్థ్యము, క్లోరినేషన్ చేస్తున్న విధానాన్ని అధికారులు ఆమెకు



వివరించారు.

### ప్రజలతో ముఖాముఖి

తొలుత పుల్లలచెరువు, ఎర్రగొండపాలెంలోని పలు గ్రామాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. పుల్లలచెరువు తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎంపిడివో కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రీ సర్వే, మ్యుటేషన్ల తీరును ఆన్లైన్లో పరిశీలించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని తెలిపారు.

### ఇంకుడు గుంతల పరిశీలన

ఎర్రగొండపాలెం రామచంద్రపురంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవటం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటా యని, భూగర్భ నీటిమట్టం కూడా పెరుగుతుందని చెప్పారు. అందుకే వీటి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత అవసరం అన్నారు. మండల స్థాయి అధికారు లతో సమీక్ష సమావేశం, క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పిడి జోసఫ్‌కుమార్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, డివిజను, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.



## ఆవాస్ యోజన పెండింగ్‌లో ఉన్న గృహాలు వెంటనే పూర్తి చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆవాస యువజన గృహాలు మొదటి విడతలో ఎంపికైన ఈ గృహ నిర్మాణ పనులు పెండింగ్లో ఎన్ని ఉన్నాయో వాటిని ఆయా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ నిర్మాణ పనులు వేగవంతం చేయుటకు సహకరించాలని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. గురువారం హౌసింగ్ డిఈ ఎస్‌విఎస్ సత్యనారాయణ ఎంపీడీవోను సంబంధించి మొదటి విడతలో ఎన్ని మంజులైనాయో వాటిని ఎన్ని పూర్తి చేశారు పెండింగ్ ఉండడం గల కారణాలు ఏమిటి ఎప్పటి లోపు పూర్తి చేస్తారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో ఆవాస యువజన గృహాలు పూర్తి చేయుటకు సహకరిస్తామని హౌసింగ్ ఏఈ సింగ్ తెలిపారు.

## శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో విశేష పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్ర గుంట గ్రామ హైవే సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో గురు వారం మాఘ బహుళ అమా వాస్య సందర్భంగా ఆలయంలో ఉదయం 10 గంటల నుంచి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు అర్చకులు తెలిపారు. పూజలు అనంతరం బి.సుధీర్ రెడ్డి రాజకుమారి సహకారంతో పూజలు వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టినట్టు అర్చకులు తెలిపారు. కాలభైరవ స్వామిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## హంస వాహన ఉభయదాతలకు సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీ నారాయణస్వామి గ్రామోత్సవ ఉభయదాతలను దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ సత్కరించారు. ఈ సందర్భంగా పూలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్ మీద స్వామివార్లను ప్రతిష్టించి గ్రామోత్సవం బాణసంచా వెలుగులో తప్పెట్లు బ్యాండు వాయిద్యాలతో కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, బంధుమిత్రులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## పచ్చవలో రీసర్వే అర్జీ పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల గ్రామ రెవెన్యూ పరిధిలో చేపట్టిన రీ సర్వే భూముల వచ్చిన అర్జీలను భాగంగా గురువారం మండల తాసిల్దార్ బి.జనార్ధన్ మండల సర్వేరు వై.బాబురావు పచ్చవ గ్రామంలో ఉన్న భూముల రీ సర్వే పరిశీలించారు. రీ సర్వేలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కార మార్గంకు చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట సర్వేయరు మహేంద్ర, విఆర్‌ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



రేపల్లే,మేజర్ న్యూస్: ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ లో ఉదయం 8 గంటల నుండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. రెవిన్యూ, పోలీస్ సిబ్బంది ఓటర్లకు అసౌకర్యం కలగకుడా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, డి.ఎస్.పి సాంబశివరావు పర్యవేక్షిస్తూ ఓటర్లకు సూచనలు చేశారు. మధ్యాహ్నం 12 గంటల సమయానికి 25 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓటింగ్ సరళ పెరిగి 50 శాతానికి చేరుకుంది. దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థుల సైతం ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. నియోజకవర్గంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికలకు విశేషమైన కృషి చేశారు. అనగాని పిలుపుమేరకు మంత్రి సోదరులు శివప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి, పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకువచ్చేంత వరకు సమైక్యంగా పనిచేశారు. కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించారు. ప్రస్తుత పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఓటర్లలో అత్యధికంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ వైపే మొగ్గు చూపిస్తున్నారని బహిరంగంగా చర్చిస్తున్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి గ్రాడ్యుయేటరు అభివృద్ధికి పట్టం కట్టేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని పలువురు నాయకులు తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలను పోల్చితే ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్సాహ భరితంగా కొనసాగాయి. ఓటర్లు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. మొత్తం రేపల్లె పట్టణంలో 3331 ఉండగా 2412 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సరళిని గమనించిన కూటమి నేతలు... ఆలపాటి విజయ తధ్యమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత కేంద్రం 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా, దోర్నాల మండలం అయినముక్కుల గ్రామం నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్సర్ కెనరా బ్యాంక్ మేనేజర్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అలాగే వెలుగు ఆఫీస్ ఎపియం దర్శనం పోలయ్య పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ, గృహ బడ్జెట్, బ్యాంక్ ఖాతా తెరవడం, సూక్ష్మ పొదుపు గురించి మాట్లాడడం జరిగింది. సేవింగ్ పథకాలైన పిపిఎఫ్, ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన మరియు, ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు చాట్ల యెహెజ్కేలు ఆదం రవిబాబులు సిబిల్ స్కోర్, బాధ్యతాయుతమైన రుణాలు, డిఐ సిజిసి గురించి తెలియజేయడం జరిగింది. ఇద్దరు మహిళలు నెలవారి ఆదాయం కుటుంబ ఖర్చులు, ఖాతా తెరవడం గురించి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో అన్ని బ్యాంకులు మేనేజర్ పాల్గొనడం జరిగింది. బిజినెస్ కరస్పాండెంట్, గ్రామంలోని సీసీలు, విఓఎ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వరస్వామి కల్యాణం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మహాశివరాత్రి రోజున వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మేళ తాళాలతో అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం జరిగింది. స్వామివారి ఆలయానికి ఉత్తర దిశగా ఉన్న ఖాళీ జాగాలో పెద్ద ఎత్తున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన సినీ సెట్టింగులతో కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లన్నీ దేవస్థానం వారు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి దేవస్థానంకార్య నిర్వహణ అధికారి రజని కుమారి ఆలయ ప్రధాన అర్చకులు అయిన విశ్వం నారాయణ శర్మ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఐవి సుబ్బారావు పాలక మండలి సభ్యులతో అధిక సంఖ్యలో స్వామివారి కళ్యాణం తిలకించవచ్చిన భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో మహిళలు కర్పూర నీరాజనాలతో పాటలు పాడి కర్పూర హారతులు సమర్పించారు.

## మాగాణిలో అపరాలు, చిరుధాన్యాలు సాగుచేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: వరి మాగాణుల్లో అపరాలు, చిరుధా న్యాలను రైతులు సాగు చేసుకోవాలని,జిల్లాలోని వ్యవసాయాధికారులు, రైతులు సాగు చేసిన పంటల దిగుబడులను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం వ్యవసాయ పరిశోధన స్థానం, దర్శి ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి అధ్యక్షతన వ్యవసాయ అధికారులకు శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు వ్యవసాయ అధికారాలను ఉద్దేశించి మాట్లాడారు. వేసవిలో వేసికోదగ్గ పంటల గురించి రైతులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. సంధ్యారాణి, ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రబాబు, సస్యరక్షణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు, జిల్లా వనరుల కేంద్రం, అదనపు వ్యవసాయ సంచాలకులు, పి.రామ మోహన్, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, కృషి విజ్ఞాన కేంద్రం గృహ శాస్త్రవేత్త డాక్టర్ మానసలు మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు వచ్చే పోషకాలను ఆరోగ్యం గురించి వివరించారు. కార్యక్రమంలో గిద్దలూరు, మార్కాపురం, దర్శి, సింగరాయకొండ, ఒంగోలు అదనపు వ్యవసాయ సంచాలకులు వారి వ్యవసాయ సబ్ డివిజన్లో ఉన్న పంటల విస్తీర్ణం, వర్షపాతం వివరాలు చీడపుడల సమస్యల గురించి వివరించి శాస్త్రవేత్తల ద్వారా సలహాలు తీసుకున్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, దరిశి శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి డాక్టర్ లీలా కృష్ణ, ప్రజనన శాస్త్రవేత్త హరిత, వివిధ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు దర్శిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం పర్యటించా నున్నారు. ఉదయం 10.30కి దర్శిలోని శివాలయం దేవస్థానం నందు రథ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30కి అద్దంకి రోడ్‌లోని పోలేరమ్మవారి దేవస్థానం ఎదురుగా జనసేన నాయకులు స్వర్గీయ షేక్ ఇర్షాద్ జ్ఞాపకార్ధం చలివేంద్రం ప్రారంభిత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం దర్శి, ఎల్‌పి రోడ్‌లోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద సాయంత్రం 5గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: యం.ఎల్.సి ఎన్నికలలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నరసరావుపేటలో మున్సిపల్ హైస్కూల్ నందు బూత్ నెంబర్ 373లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గురువారం ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఆరేళ్ల రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తుకు మీ ఓటు ఉత్తమిస్తుందని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యావంతులైన పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని అభివృద్ధికి బాటలు వేయాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.

## చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం భీమవారిపాలెం లోని పార్క్ ఆవరణలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా సభ్యులతో బండ్రెడ్డి రజని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఆయన ధైర్య సాహసాలు గురించి వివరించారు.

## నేడు మున్సిపల్ సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కార్యాలయము నందు కౌన్సిల్ బడ్జెట్ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని చైర్మన్ నారపుశెట్టి తెలిపారు. ఈ సమావేశం నందు దర్శి నగర పంచాయతీ 2024-25 సంవత్సరం సవరించిన బడ్జెట్, 2025 -26 ఆదాయాలు, వ్యయముల బడ్జెట్ గురించి చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ కౌన్సిల్ బడ్జెట్ సమావేశమునకు కౌన్సిలర్‌లు అందరు హాజరు కావాలని చైర్మన్ పిచ్చయ్య కోరారు.

## కాశీ విశ్వేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## అభ్యర్థితో కలసి ఓటింగ్ సరళి పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో గుంటూరు కృష్ణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు. అనంతరం అధికారులను ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలపై ఓటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మానం విజేత, పల్లం సరోజినీ, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో ఎన్నికలు ప్రశాంతం: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: పటిష్ట బందోబస్తు నడుమ ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం బాపట్ల జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలో జరిగాయి. జిల్లాలోని 34 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులలో మొత్తం 270 మంది పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సమయస్ఫూర్తి తో పనిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అందరి సిబ్బంది సమిష్టి కృషి కారణంగానే ఎన్నికలు విజయవంతంగా జరిగాయని తెలిపారు.

## నారకొండలో మహాశివరాత్రి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారి కొత్తపల్లె గ్రామానికి సమీపంలో నారకొండపై నారాయణస్వామి తపస్సు చేసిన ప్రాంతంలో వెలసిన నారకొండ ధ్యాన నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రొశిరెడ్డి, పాశంపెద్దక్క ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన వేలాదిమంది భక్తులకు పామూరు మండలం ఇనిమెర్ల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఏనుమల నరసయ్య ఆదిలక్ష్మమ్మ దంపతులు నల్లపోతుల వెంకటేశ్వర్లు కళ్యాణి దంపతులు కుటుంబసభ్యులు భోజనవసతి కల్పించారు. అదేవిధంగా కోలాటం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి వైభవంగా నారాయణస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని అదేవిధంగా నాగేంద్రస్వామి పుట్టవద్ద పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాశం పెద్దక్క, తోట రామయ్య, పులి రామిరెడ్డి, చావా జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ తుషార్



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టభద్రులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు గురువారం బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలలో జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ సుడిగాలి పర్యటన చేస్తూ పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైనులు, ఎన్నికల తీరును, భద్రత చర్యలను పర్యవేక్షించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఓటర్లు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీ య ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి పంపాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు, నిషేధిత వస్తువులు అనుమతించ వద్దని విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించి పలు భద్రతాపరమైన సూచనలు చేశారు. బాపట్ల పట్టణం, కర్లపాలెం, రేపల్లె పట్టణం, వేమూరు, అడవుల దీవి, వేమూరు లతో పాటు ఇతర పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలోని 15 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అవి కర్లపాలెం, రేపల్లె, చుండూరు లలో ఉన్నాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా 6 రూట్ మొబైల్ పార్టీలను, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంటే ప్రత్యేక బృందాలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాయన్నారు. జిల్లాలో మొత్తం 270 మంది పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తు న్నారన్నారు. వీరిలో ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు, ఏడుగురు సీఐలు, 13 మంది ఎస్సైలు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండరాదన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించిన, అవాంఛనీయ ఘటనలు సృష్టించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పట్టభద్రులు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎస్పి సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ వెంట ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, సంబంధిత పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 75% నమోదు

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జె.వెంకట మురళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమైనదన్నారు. ఉదయం 10 గంటలకు 9.77 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 29.29 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 51.60శాతం, సాయంత్రం 4 గంటలకు 74.31 శాతంగా పోలింగ్ జరిగిందని ఆయన తెలియ జేశారు. చుండూరు మండలం లో ఉదయం 10 గంటలకు 9.5శాతం మధ్యాహ్నం 12 గంటలకు 28.37 శాతం మధ్యాహ్నం 2 గంటలకు 50.55 శాతంగా సాయంత్రం 4 గంటలకు 72.87 శాతంగా నమోదయిందన్నారు. అమృతూలూరు మండలంలో ఉదయం 10 గంటలకు 9.91శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 19.95 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 49.44 శాతంగా సాయంత్రం 4 గంటలకు79.92 శాతం నమోదు అయిందన్నారు. వేమూరు మండలంలో ఉదయం 10 గంటలకు 12.10శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.20 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 55.55 శాతంగా సాయంత్రం 4 గంటల కు 73.78 శాతంగా నమోదు అయిందన్నారు. కొల్లూరు మండలంలో ఉదయం 10 గంటలకు 8.5 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.16 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 40.07 శాతంగా సాయంత్రం 4 గంటలకు 72.45 శాతంగా నమోదు అయిందన్నారు. భట్టిప్రోలు మండలం లో ఉదయం 10 గంటలకు 9.8శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు 18.5శాతం గా మధ్యాహ్నం 2 గంటలకు 47.28 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.45 శాతంగా నమోదు అయిందన్నారు. చెరుకుపల్లి మండలం లో ఉదయం 10 గంటలకు 10.30 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 21.0 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.09 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.47 శాతంగా నమోదు అయిందన్నారు. నగరం మండలంలో ఉదయం 10 గంటల కు 8.58 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.80శాతం మధ్యాహ్నం 2 గంటల కు 45.58శాతంగా సాయంత్రం 4 గంటలకు71.63 శాతంగా నమోదు అయిందన్నారు. రేపల్లె మండలంలో ఉదయం 10 గంటల కు 10.75 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 18.94 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 50.17 శాతంగా సాయంత్రం 4 గంటలకు76.25 శాతంగా నమోదు అయిందన్నారు. నిజాంపట్నం మండలంలో ఉదయం 10 గంటలకు 8.82 శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు16.33 శాతం గా మధ్యాహ్నం 2 గంటలకు 43.96 శాతం సాయంత్రం 4 గంటలకు78.19శాతంగా నమోదు అయింద న్నారు. పిట్టలవాని పాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 11.17 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.10 శాతంగా మధ్యాహ్నం రెండు గంటలకు 52.03 శాతంగా సాయంత్రం 4 గంటలకు72.29 శాతంగా నమోదు అయిందన్నారు. కర్లపాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 9.5 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 23.17 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 55 శాతం గా సాయంత్రం 4 గంటలకు 77.50 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల మండలంలో ఉదయం10 గంటలకు 10.80 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.24 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.31 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.36 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల జిల్లా 12 మండలాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల మొత్తం 24,493 మంది కాగా పోలైనవి 18,198, వీరిలో 11,736 మంది పురుషులు, 6462 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

# పిడిఎఫ్ మద్దతుదారులపై టిడిపి దాడులు



బాపట్ల, మేజర్‌న్యూస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కె ఎస్ లక్ష్మణరావు మద్దతుదారులపై టిడిపి నాయకులు దాడికి తెగబడ్డారని సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. గురువారం గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బాపట్ల పట్టణంలో మున్సిపల్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రం వద్ద దొంగ ఓట్లను అడ్డుకునే ప్రయత్నం చేసినందుకు పిడిఎఫ్ కార్యకర్త ఎస్ .అనిల్ కుమార్ పై పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు దాడి కి తెగబడ్డాడు. పట్టణ పోలీసుల సమక్షంలోని ఈ దాడి జరిగిందని సిపిఎం నాయకులు గంగయ్య ఆరోపించారు. ఈ మేరకు పట్టణ పోలీస్ స్టేషన్లో గొలపల శ్రీనివాసరావు పై ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, వసంతరావు, కొండయ్య, నాగేశ్వరరావు, అనిల్ కుమార్ పార్టీ నాయకులు ఉన్నారు.

## విశిష్ట సంఖ్య నమోదుతో రైతులకు మేలు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విశిష్ట సంఖ్యను రైతులు నమోదు చేయించుకోవటం వలన మేలు కలుగుతుందని ఎఓ ఫరుక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న విశిష్ట సంఖ్య నమోదు రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఫరుక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట రబీ 2024-25 సంవత్సర సంబంధించి మార్చి మూడో తేదీ వరకు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 5 నుండి 10వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి రబీ ఈ పంట నమోదు జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విశిష్ట సంఖ్య నమోదులో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కందుల రైతులు గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాలకు వెళ్లి కందులను రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరి శ్రీకీర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, క్రాంతి రత్న, రైతులు పాల్గొన్నారు.

## లోకోస్ సంఘాలను బలోపేతం చేయాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: లోకోస్ సంఘాలను బలోపేతం చేయాలని, స్త్రీ నిధి ద్వారా తీసుకున్న ఋణాలతో ఆదాయా భివృద్ధిని పెంపొందించుకొని, తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించాలని వెలుగు దర్శి ఏరియా కోఆర్డినేటర్ సి.వసుంధర దేవి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య కార్య నిర్వహణ సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈ వెంకాయమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేపలు పెంచుకునే వారిని గుర్తించడం, లోకోస్ సంఘాలను బలోపేతం చేయడం, సిఐఎఫ్, విఆర్ఎస్, ఉన్నతి ద్వారా తీసుకున్న ఋణాలను తిరిగి చెల్లించి మరల కొత్త ఋణాలతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. లోగోస్ కట్ ఆఫ్ డేటా, లక్పతి దీదీ గురించి, ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్, సీడ్ క్యాపిటల్, పీఎంఈజీపి, పిఎమ్ ఎఫ్ఎంఈ చేయాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్, వివో బుక్స్ గురించి, వివో ఎలా పనితీరు గురించి, జెండర్స్ కార్యక్రమాన్ని గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ఎం.హనుమంతరావు, వెలుగు సిసి కే.కోటేశ్వరరావు, అకౌంటెంట్ జి.మార్తమ్మ, వివోఏలు పాల్గొన్నారు.



## పచ్చి మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం కావూరి వారి పాలెం, తోటవారిపాలెం పంచాయతీలో పచ్చిమిర్చి పంటలను చీరాల వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట దిగుబడి ధరల తదితర సమస్యలను గరమణారెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పచ్చిమిర్చి ధర బాగా పడిపోయిందని.. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారని రమణారెడ్డి చెప్పారు. గత సంవత్సరం 25 రూపాయలు ఉన్న మిర్చి ధర నేడు 8రూపాయలకే పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వచ్చాయని చెప్పారు. ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకొని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మించాలి



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల 216 హైవేకు సమీపంలో వాడరేవు నుండి పిడుగురాళ్ల వెళ్లే 4వే లైన్ నూతన బైపాస్ రోడ్డు బుర్లవారిపాలెం సమీపంలో అండర్ పాస్ బిడ్జ్ నిర్మించాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. బుర్రవారిపాలెంతో పాటు 10 గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామాల ప్రజలు ఆకుకూరలు,వ్యవసాయ పనులు,ఐటీసీ కార్మికులు నిత్యం ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తూ ఉంటారని అలాంటిది ఇక్కడ అండర్ పాస్ బ్రీడ్జ్ వేయకపోతే నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున స్థానిక శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య ఈ సమస్యను హైవే అదికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరం చూపాలని గ్రామ ప్రజలు కోరారు.

## అన్నదానం, శీతల పానీయాలు పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి మహాశివరాత్రి పర్వదిం పురస్కరించుకొని నేడు రథోత్సవ సందర్భంగా వచ్చు భక్తులకు పొదిలి, కొనకనమిట్ల, మరిపూడి మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన, సీతలాపానీయాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వచ్చిన భక్తులకు ఆహారం పలావ్, శీతల పానీయాలు మంచినీళ్లు, మజ్జిగ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ యూనియన్ అధ్యక్షులు రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిండెంట్ రాయల్, కోశాధికారి అశోక్, బాల ప్రసాద్, కృష్ణాచారి, వి. శీను, జి. శ్రీనివాసులు సిహెచ్ వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, వై. వెంకటేశ్వర్లు, శ్రీధర్, బంగారు వెంకటేశ్వర్లు, వెలుగు శీను, చలపతి, దేవా, విశ్వ, ప్రవీణ్, శివ, దర్శి శ్రీను,అజయ్, అభి, నరసింహ, లింగాల సురేషు, సిలోన్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ



పొదిలి, మేజర్ న్యూస్ : శ్రీపార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా గురువారం స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లో కేపీ చికెన్ సెంటర్ల అధినేత ఎం రాజేష్ భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం మజ్జిగ అందజేసిన కె.పి చికెన్ సెంటర్ ల అధినేత ఎం రాజేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ జనాభా ప్రాతిపదికపై నిధులు కేటాయించాలని ధర్నా



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ జనాభా ప్రాతిపదికపై నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చీమకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ.ఎల్.పి. రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం హాజరై మాట్లాడుతూ ఈ నెల 28వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తుంది కనుక ఆ బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికపై బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రతిపాధికన బడ్జెట్ కేటాయించినప్పటికి ఇతర పథకాలకు నిధులు మళ్ళీంచడం జరిగింది. గత 5 సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ ద్వారా నిధులు విడుదల కాలేదు. ఆ నిధులు జాష్యంగా వలన మరియు గత పాలకులు ఆ నిధులు మళ్ళింపు వలన దళిత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనులకు కేటాయించిన బడ్జెట్ నిధులను ఆయా కులాల అభివృద్ధికి ఖర్చు పెట్టాలని సుందరం అన్నారు. అదే విధంగా 2013 సబ్ ప్లాన్ చట్టప్రకారం భూమి లేని ఎస్సీ, ఎస్టీ పేదలకు భూమి కొనుగోలు చేసి అర్హులకు అందే విధంగా చూడాలని అన్నారు. అలానే ఎస్సీ, ఎస్టీ ఆత్యాచార నిరోధక చట్టాన్ని పగడ్బందీగా నిర్వహించాలని శ్రీ దాసరి సుందరం డిమాండ్ చేశారు. అలా కాకుండా ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడులలో కేసులు పెట్టకుండా పోలీసు వారు కేసును నిరుగార్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారనని అందుకు కౌంటర్ కేసులు కూడా వేస్తున్నారని అలాంటి విధానాన్ని ఐ.ఎల్.పి పార్టీ దళిత గిరిజనుల హక్కుల సంఘం ఖండిస్తుంది. ఈ మధ్యకాలంలో దర్శి మండలంలో రుద్రసముద్రం గ్రామంలో ఎస్టీ ఎరుకల కులస్తులపై అగ్రకులాలు వారు సమారు 70 మంది ముకుమ్మడిగా దాడి చేస్తే కేవలం ఇద్దరు, ముగ్గురు పైనే పోలీసులు కేసులు పెట్టడం అత్యంత్తదారునమని మిగిలిన వారిని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీ దాసరి సుందరం డిమాండ్ చేశారు. చీమకుర్తి మండలం, క్కిరెడ్డిపాలెంలో గిరిజన యానాది కుల మహిళలపై వారి కళ్ళలో అగ్రకులాల వారు కారంచల్లి అతిదారుణంగా దాడి చేయడం జరిగింది. తక్షణం దోషులను ఎస్సీ, ఎస్టీ అత్యాచారా నిరోదక చట్టం క్రింద అరెస్ట్ చేయాలి మరియు ఎస్సీ, ఎస్టీ, అత్యాచార చట్టాన్ని 9వ షెడ్యూల్లో మరియు 341, 342 చట్టాలు 9వ షెడ్యూల్లో చేర్చినందున్న కోర్టు పరిధిలోనికి రావని సుప్రీంకోర్టు ఎసీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు చెల్లదని రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరిస్తూ అలా కాదని వర్గీకరణ చేస్తే మాలలు కూటమి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారని శ్రీ దాసరి సుందరం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం చీమకుర్తి తహాశీల్దార్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమములో దుడ్డు వెంకటరావు, పిల్లి కోటేశ్వరరావు, పిన్నికి శ్రీనివాస్, సుబ్బయ్య వేమరాజు, చంద్రమౌళి తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండల పరిధిలోని రాచవారి పాలెం గ్రామమునకు వెళ్ళు క్రాస్ రోడ్డు వద్ద బుధవారం కోనంకి నరసయ్యని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుంటూరు నుండి ఒంగోలు వైపు వెళుతున్న ఏపీ 39 ఎల్‌కె 6689 నెంబర్ గల కియా కారు ఢీ కొట్టినది. ఈ ప్రమాదంలో నర్సయ్యకు బలమైన రక్త గాయాలు కాగా హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి పంపగా గురువారం ఉదయం కోనంకి నరసయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మద్దిపాడు పోలీస్ వారు పోస్టామ్రర్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## పరీక్ష రాసే విద్యార్థుల కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



చీరాల, మేజర్‌న్యూస్: పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల కోసం చీరాలలోని సెయింట్ మార్క్ లూథరన్ చర్చిలో పాస్టర్లు పిల్లి దేవదాస్, పి.నానిబాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల కోసం అవసరమైన పెన్నులు, పెన్సిళ్లని దైవసేవకుల చేతులమీదగా అందజేశారు. విద్యార్థులు తమ పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాయాలని చేప్పారు. పరీక్షకు హాజరయ్యే సమయంలో కుటుంబ ప్రార్థనలను పాటించి ముందుకు నడవాలన్నారు. తల్లిదండ్రుల కలళను నెరవేర్చందుకు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## రథోత్సవంలో బిజెపి నేతలు



పొదిలి, మేజర్‌న్యూస్ : పొదిలిలో నిమ్మ మహేశ్వర దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవ పూజా కార్యక్రమాలలో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌తో కలిసి పూజా కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. తదుపరి పొదిలి మహాశివరాత్రి పర్వదిన ముగించుకొని నేడు రథోత్సవ సందర్భంగా పొదిలి సెంటర్లో రథోత్సవానికి వచ్చిన భక్తులకి మజ్జిగ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి మార్కాపురం ఇంచార్జ్ పివి కృష్ణారావు, పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్బాషా, పువ్వాడ నారాయణ, ఎస్‌కే భాష, చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోండి

– రైతుల సమావేశంలో ఏఓ రాధ –



పామూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు రైతులకు దరి చేరాలంటే వ్యవసాయం కలిగిన ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలని పామూరు మండల వ్యవసాయ అధికారి కె. రాధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని దాదిరెడ్డిపల్లి, చిలంకూరు, పడమర కట్టకింద పల్లి గ్రామాలలో రైతు గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాధ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 50 శాతం మంది రైతులు రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకున్నారన్నారు. మిగిలిన రైతులు త్వరతగతిన నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్, జ్యోత్న్న, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు మల్లికార్జున, కోటిరెడ్డి, కల్లూరి తిరుపతయ్య, బద్దిపూడి మార్కు, రామ సుబ్బారెడ్డి, బద్దిపూడి యాకోబు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీకొని మహిళకు గాయాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మహిళకు గాయాలైన సంఘటన గురువారం జరిగింది. హైవే పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం అన్నంగి గ్రామానికి చెందిన రావిపాటి వెంకటసుబ్బయ్య ద్విచక్ర వాహనంపై మద్దిపాడు నుంచి అందంకి వైపు వెళ్తుండగా తమిళనాడుకు చెందిన దంపతులు బుల్లెట్ వాహనంపై వెనుక నుండి బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో సుబ్బారావు పక్కకు పడి పోయాడు .మోటార్ సైకిలు సర్వీస్ రోడ్డు ఐరన్ గ్రిల్స్ కు తగులుకొని ఆగిపోయింది. ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళ తలకు .మోకాళ్ళకు స్వల్ప గాయాలు అవటంతో హైవే అంబులెన్స్ పిలిపించి మెరుగైన చికిత్సకు ఒంగోలు వైద్యశాలకు తరలించారు.

## ఘనంగా రోళ్ళ శ్రీను జన్మదిన వేడుకలు





పొదిలి, మేజర్‌న్యూస్:మాజీ వార్డు సభ్యులు, మాజీ శివాలయం పాలకమండలి సభ్యులు రోళ్ళ శ్రీను పుట్టినరోజు వేడుకలు గురువారం మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు అడితిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోళ్ళ శ్రీను మండల, పట్టణ టిడిపి నాయకుల సమక్షంలో భారీ జన్మదిన కేకును కట్ చేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. పుట్టినరోజు వేడుకల్లో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్ధూ స్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు కల్లూరి సోమయ్య, బత్తిన ఓబయ్య, ఆవులూరి కోటప్ప నాయుడు, తలమల్ల వెంకటరావు, మాజీ వార్డు సభ్యులు వెలుగోలు వెంకటేశ్వర్లు, పసుపులేటి మురళి, రాజంపల్లి సత్యం పాల్గొన్నారు.

## గాదేపాలెం సమస్యను పరిష్కరించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని గాదేపాలెం డ్వాక్రా గ్రామ సమైక్య అధ్యక్షురాలు ఎన్నిక గత రెండు నెలల నుండి సమస్యగా ఉందని దానిని పరిష్కారం చేయాలని మండల సమైక్య సమావేశానికి ఏరియా కోఆర్డినేటర్ రావడంతో గాజుపాలెం డ్వాక్రా గ్రూపు సభ్యులు వెలుగు కార్యాలయం వద్దకు మండల సమైక్య సమావేశానికి హాజరయ్యారు. ఆ సమావేశం కోరం లేక ఆగిపోవడంతో ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మను గ్రూపు సమస్య పరిష్కారం చేయాలని పలు సమస్యలు తీసుకొని వచ్చారు. గ్రామ సమైక్య అధ్యక్షురాలు ఎన్నిక సంతకాలు, తీర్మానం లేకుండా ఎన్నిక జరిగిందని వాపోయారు. ఈనెల 12వ తేదీ మండల అభివృద్ధి కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగిందని ఆ సమావేశంలో ఎంపీడీవో శ్రీకృష్ణ దృష్టికి పలువురు ఎంపీటీసీలు ఈ సమస్యను తీసుకొని రావడంతో ఎంపీడీవో ఫిబ్రవరి 15వ తేదీన ప్రత్యేక సమావేశం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కానీ నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని వెలుగు కార్యాలయం జరిగే మండల సమైక్య సమావేశంలో గాజుపాలం నుండి డ్వాక్రా లీటర్లు సభ్యులు వచ్చి ఈ సమస్యను ఏసీ విజయమ్మ దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలియజేశారు. మా గ్రామంలో 25 గ్రామ సమైక్య గ్రూపులు ఉన్నాయని మా అధ్యక్షురాలు మా గ్రామంలోని ఎన్నిక కావాలని ఆమె దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ మాట్లాడుతూ ఈ సమస్యను ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుంది. వారి ఆదేశాల మేరకు ఈ సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు.

# సాగర్ జలాలు పుల్లలచెరువులో చెరువులకు మళ్లించాలి

### కాటి వీరన్న, రామానాయుడు చెరువులకు సాగర్ జలాలను మళ్ళిస్తే ప్రభుత్వానికి రెండు కోట్ల మేర ఆదా: సిపిఐ మండల కార్యదర్శి గురునాథం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారీయా పుల్లలచెరువు మండలంలో జరుగుతున్న భూ రీ సర్వేను నీటి కుంటలను ఆకస్మిక తనిఖీ నిమిత్తము గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారీయాను సిపిఐ మండల కార్యదర్శి జి.గురునాథం తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి మండల అభివృద్ధిని, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, మండలం లోని సమస్యలపై గురునాథం జిల్లా కలెక్టర్‌కు ఒక మెమోరాండంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముటుకుల గ్రామం దగ్గర సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి సాగర్ జలాలను మండల కేంద్రమైన పుల్లలచెరువులోని కాటి వీరన్న చెరువును, రామా నాయుడు చెరువును నింపినట్లైతే ఇక్కడి నుండి అనేక గ్రామాలకు త్రాగు నీటి సరఫరాను చేసి మండలంలో కొంతమేర త్రాగునీటి సమస్య తీరు తుందని గురునాథం తెలిపారు. వేసవిలో ట్యాంకర్ ద్వారా మండలంలో నీటి సరఫరా అయ్యే ఖర్చును తగ్గించవచ్చునని ఈ విధంగా చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కోట్ల మేర నష్టం వాటిల్లకుండా ఉంటుంది. ఈ విషయాన్ని అధికారులు పరిశీలించి పనులు చేపట్టాలని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రమైన పుల్ల చెరువులో హిందూ స్మశాన వాటిక కనీస సౌకర్యాలు కూడా లేవని ఒక డిపు బోర్డు, కాంపౌండ్ వాల్ లేదు, షెడ్డు లేదు, స్మశానమంతా ముళ్ళకంపతో నిండు ఉందని త్వరిత గతన సమస్యను పరిష్కరించగలరని గురునాథం కలెక్టర్ అన్సారీయాను కోరారు.

# సీనియర్ సిటిజెన్‌కు రైల్వే కానుక

### భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ టికెట్ డిస్కౌంట్ – సీనియర్ సిటిజన్లు గమనించండి,

### రైలు టికెట్ పై 50% రాయితీ, కొత్త విధానం అందరిని ఆశ్చర్యపరిచింది



భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ల కోసం కొత్త విధానాన్ని ప్రకటించింది, ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కొత్త విధానం ప్రకారం, సీనియర్ సిటిజన్లకు రైలు టికెట్లపై 50% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ నిర్ణయం వయస్సు మీద పడిన వారికి పెద్ద ఊరటగా మారింది, ముఖ్యంగా టికెట్ ధరల భారంతో ప్రయాణం చేయలేకపోయిన వారికి ఈ కొత్త విధానం, ఆర్థికంగా సీనియర్ సిటిజన్లకు మేలు చేయడంతో పాటు, తమ కుటుంబ సభ్యులను కలవడానికి మరియు కొత్త ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యాసంలో, ఈ కొత్త విధానం గురించి పూర్తిగా వివరించబడింది, ఇందులో అర్హత ప్రమాణాలు, రాయితీ పరిమితి, మరియు దీని ప్రయోజనాలను పొందే మార్గాలు ఉన్నాయి.

సీనియర్ సిటిజన్ రైలు టికెట్ డిస్కౌంట్: ముఖ్యాంశాలు

ఈ కొత్త విధానంలో, సీనియర్ సిటిజన్ల నిర్వచనంలో కొన్ని మార్పులు చేయబడ్డాయి. పురుషుల అర్హత వయస్సు 60 సంవత్సరాలు కాగా, మహిళలకు ఇది 58 సంవత్సరాలు. ఈ మార్పు ద్వారా మరింత మందికి ఈ పథకం లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

వయస్సు నిర్ధారణ కోసం అంగీకరించిన పత్రాలు:

ఆధార్ కార్డు - పాన్ కార్డు - పాస్‌పోర్ట్‌జి
డ్రైవింగ్ లైసెన్స్ - ఓటర్ ఐడీ కార్డు - పెన్షన్ పాస్‌బుక్

మీరు టికెట్ బుక్ చేసేటప్పుడు లేదా ప్రయాణ సమయంలో వీటిలో ఏదైనా ఒక పత్రం కలిగి ఉండడం తప్పనిసరి.

వర్గాల వారీగా డిస్కౌంట్ వివరాలు:

స్లీపర్ క్లాస్ - 50% రాయితీ
ఏసి3-టైర్ - 40% రాయితీ
ఏసి2-టైర్ - 35% రాయితీ
ఏసి ఫస్ట్ క్లాస్ - 30% రాయితీ
జనరల్ & సెకండ్ సిట్టింగ్ - 45% రాయితీ

ఈ రాయితీ అన్ని రకాల రైళ్లకు వర్తిస్తుంది, అందులో మెయిల్/ఎక్స్‌ప్రెస్, రాజధాని, శతాబ్దీ, మరియు ఇతర ప్రత్యేక రైళ్లు కూడా ఉన్నాయి.

టికెట్ బుకింగ్ ప్రక్రియ:

సీనియర్ సిటిజన్లు ఈ రాయితీని రెండు మార్గాలలో పొందవచ్చు:

1.ఆన్లైన్ బుకింగ్: ×=జుజ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా

2. రైల్వే టికెట్ కౌంటర్: ఏదైనా రైల్వే స్టేషన్‌లోని టికెట్ కౌంటర్ ద్వారా

ఆన్లైన్ బుకింగ్ దశలు:

1. ×=జుజ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి
2. మీ ప్రయాణ వివరాలు నమోదు చేయండి
3. ప్రయాణికుల వివరాలు నింపే సమయంలో "హవఅఙశీతీ జ౯ఙఓవఅ" ఎంపికను ఎంచుకోండి
4. మీ వయస్సు మరియు లింగాన్ని నిర్ధారించండి
5. చెల్లింపు చేసి మీ ఈ-టికెట్ పొందండి

సీనియర్ సిటిజన్లకు ఉచిత సదుపాయాలు!

ప్రయోజనాలు & సదుపాయాలు:

ఆర్థిక ఊరట: 50% వరకు డిస్కౌంట్ వలన ప్రయాణ వ్యయం తగ్గుతుంది.

మెరుగైన వసతులు: డిస్కౌంట్ వలన సీనియర్ సిటిజన్లు మెరుగైన తరగతులలో ప్రయాణించవచ్చు.

ప్రాధాన్యత కేటాయింపు:

లోవర్ (కింది) బెర్త్ కేటాయింపులో సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత.

వీల్చేర్ సదుపాయం: అవసరమైన స్థితిలో స్టేషన్లలో వీల్చేర్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

వైద్య సహాయం: అత్యవసర పరిస్థితుల్లో రైల్లో వైద్య సహాయం లభిస్తుంది.

ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు:

రాయితీ పొందేందుకు చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం తప్పనిసరి.

ఈ రాయితీ కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.

టికెట్ తనిఖీ సమయంలో వయస్సు ధృవీకరణ పత్రాన్ని చూపించాలి.

తత్కాల్ టికెట్లకు ఈ రాయితీ వర్తించదు.

సీనియర్ సిటిజన్‌తో ప్రయాణించే ఇతర ప్రయాణికులకు రాయితీ వర్తించదు.

తరచుగా అడిగే ప్రశ్నలు:

1. ఈ డిస్కౌంట్ అన్ని రైళ్లకు వర్తిస్తుందా?

అవును, ఇది దాదాపు అన్ని రైళ్లకు వర్తిస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక రైళ్లకు వర్తించకపోవచ్చు.

2. ప్రతి ప్రయాణానికి మళ్లీ అప్లై చేయాలా?

లేదు, ×=జుజ ప్రొఫైల్‌లో ఒకసారి అప్‌డేట్ చేసుకున్న తరువాత ప్రతి బుకింగ్ సమయంలో ఆటోమేటిక్‌గా రాయితీ పొందవచ్చు.

3. నేను మరొకరి కోసం టికెట్ బుక్ చేయవచ్చా?

అవును, మీరు మరో సీనియర్ సిటిజన్ కోసం టికెట్ బుక్ చేయవచ్చు. కానీ వారి వద్ద చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం ఉండాలి.

4. రాయితీ ఉన్న టికెట్లకు రిఫండ్ పరిమితులు ఏమైనా ఉన్నాయా?

లేదు, రాయితీ టికెట్ల రిఫండ్ నిబంధనలు సాధారణ టికెట్లతో సమానమే.

5. విదేశీ సీనియర్ సిటిజన్లకు ఈ రాయితీ వర్తిస్తుందా?

లేదు, ఇది కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.

భవిష్యత్ అంచనాలు:

ఈ కొత్త విధానం విజయవంతంగా అమలు అయిన తరువాత, భవిష్యత్తులో మరింత మెరుగుదల అవకాశం ఉంది:

డిజిటల్ ఐడెంటిఫికేషన్: ఆధార్ అనుసంధానమైన డిజిటల్ ఐడెంటిటీ ద్వారా ప్రక్రియ మరింత సులభం అవుతుంది.

స్మార్ట్ కార్డ్: సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక స్మార్ట్ కార్డులు, ప్రయాణ ప్రయోజనాలను ఏకీకృతం చేయడానికి.

మొబైల్ యాప్: సీనియర్ సిటిజన్ల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేసే ప్రత్యేక మొబైల్ యాప్.

అంతర్జాతీయ సహకారం: భవిష్యత్తులో, ఈ రాయితీ అంతర్జాతీయ ప్రయాణాలకు కూడా వర్తించవచ్చు.